

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 17-8-2025 పేజీలు: 20




# ఉత్తర కోస్తాకు వర్ష సూచన

- రానున్న మూడు రోజుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరిక



**విశాఖపట్నం, ఆగస్టు 16, రీజనల్ బ్యూరో:** దక్షిణ ఛత్తీస్‌గఢ్,దాని పరిసర ప్రాంతాలలో ఏర్పడిన అల్పపీడనం అల్పపీడనం స్థిరంగా కొన సాగుతోంది. దీని ప్రభావం వలన రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు. సోమవారం నాటికి వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో మరోక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వీటి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు కోస్తాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే పలుచోట్ల పెద్ద ఎత్తున ఈదురుగాలులు వేస్తాయని (తరువాయి 2వ పేజీలో)

అంగరంగ వైభవంగా

# కృష్ణాష్టమి వేడుకలు



**విశాఖపట్నం, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** స్థానిక గాదిరాజు ప్యాలెస్ లో ప్రారంభమైన కృష్ణాష్టమి వేడుకలు రెండో రోజున శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. మూవ్మెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలలో శ్రీ బాలగోపాల్ కు, శ్రీ శ్రీ రాధా మధన మోహన్ విగ్రహాలకు ప్రాతః కాల అభిషేకం, ఉదయం 6 గంటలకు ప్రారంభమైంది . ఈ అభిషేకములో సప్తనదుల నుంచి (గంగ,యమునా,గోదావరి,సరస్వతి ,నర్మదా,సింధు, కావేరి) సేకరించిన జలాలతో, 108 (తరువాయి 2వ పేజీలో)



# సృష్టి మోసాలు నిజమే!

- నేరాన్ని అంగీకరించిన డాక్టర్ నమ్రత
- పోలీసు విచారణలో పలు వివరాలు వెల్లడి
- 1988 బ్యాచ్ మేట్స్ తో కొనసాగిస్తున్న దందా
- నకిలీ పేరుతో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వహణ

2వ పేజీలో

- విశాఖలో ఇంకా మరికొందరు డాక్టర్ల పాత్ర..!
- తల్లీ గర్భాలతో వ్యాపారం
- కోట్లాది రూపాయల సంపాదన పై కేంద్ర దర్యాప్తు సంస్థ దృష్టి
- రెండు తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్న విచారణ..!

# సర్దార్ గౌతు లచ్చన్నను ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపు



2వ పేజీలో



# హత్యలకు కేరాఫ్ అడ్రస్‌గా సబ్బవరం!

- తాజాగా మరో వ్యక్తి హత్య కలకలం
- ఇటీవలే పెట్రోలు పోసి హత్యకు గురైన మహిళ
- రోజులు గడుస్తున్న విచారణలో కనిపించని పురోగతి
- సబ్బవరం పోలీస్ సిబ్బందిపై తీవ్ర విమర్శలు
- స్టేషన్ అధికారి పనితీరు పై ఆరోపణలు..!
- ఫిర్యాదుల చేసిన బాధితులకు దక్కని న్యాయం..!
- డీఐజీ,ఎస్పీ సబ్బవరం పీఎస్ పై దృష్టి సారించాలి

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

సబ్బవరం హత్యలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతుంది.ఇక్కడ పట్టిష్టమైన పోలీసు వ్యవస్థ ఉన్నప్పటికీ కూడా జరగాల్సిన నేరాలు,ఘోరాలు జరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో సబ్బవరం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా క్రైమ్ రేటు పెరిగింది.చోరీల నుంచి దౌర్జన్యాలు, కుటుంబ తగాదాలు,ఆర్థిక లావాదేవీల విషయములో గొడవలు, వివాహేతర సంబంధాల నేపథ్యంలో దాడులు,చివరికి పాత కక్షల నేపథ్యంలో హత్యలు కూడా కొనసాగుతున్నాయి. ఇటీవల సబ్బవరం జాతీయ రహదారి సమీప పొదలలో గుత్తి తెలియని మహిళా మృతదేహం లభించడం జరిగింది. నిందితులు ఆమెపై పెట్రోల్ పోసి కాల్చడంతో ఆమె ఎవరన్నది గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. నిందితులను పట్టుకోలేక వారిని పట్టుకున్న వాళ్ళకి 50,000 రూపాయలు బహుమతి (తరువాయి 2వ పేజీలో)




(మొదటి పేజీ తరువాయి)

## కృష్ణాష్టమి వేడుకలు



పవిత్ర జల కలశాలతో, పళ్ళ రసాలు,పంచామృతం ,పంచగవ్యాలతో ,వివిధ పుష్పములతో అర్చన జరిగింది. భక్తులు స్వయంగా బాలగోపాలునికి పాలతో అభిషేకం చేశారు . భక్తులకు డాక్టర్ భక్త దాస శ్రీ కృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను భక్తులకు వివరించినారు. ఈ రోజు శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ కావడంతో భక్తులు వేలాదిగా పాల్గొని శ్రీకృష్ణ భగవంతుని దర్శనం చేసుకుని అనంతరం ప్రసాదం స్వీకరించారు. ఈ రోజు కార్యక్రములో ప్రముఖులు శ్రీబాల గోపాలునికి ఉయ్యాలా సేవలో పాల్గొని శ్రీ రాధా మదన్ మోహన్ దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంద్రియ ప్రసాద్, మేయర్ పీలా శ్రీనివాసరావు, బిజెపి నాయకురాలు శ్యామల దీపిక, మాజీ మేయర్ గొలగాని వెంకట హరి కుమారి దంపతులు పాల్గొన్నారు.

## ఉత్తర కోస్తాకు వర్ష సూచన

మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు,విశాఖపట్నం,అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలులి కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం,అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,ఏలూరు, కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

## సర్దార్ గౌతు లచ్చన్నను ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపు

**విశాఖపట్నం, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** భావితర పౌరులందరూ సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం గ్రీన్ పార్క్ హొటల్ జంక్షన్ వద్ద గల సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలంకరణ చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ సర్దార్ గౌతు లచ్చన్న జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశభక్తితో ఎన్నో త్యాగాలను, ఉప్పు సత్యాగ్రహం వంటి అనేక పోరాటాలు చేసి మనకు స్వాతంత్ర్యం రావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 35 సంవత్సరముల పాటు శాసనసభ్యులుగా పనిచేసి ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం, ప్రజల కోసం పోరాడిన యోధుడని అన్నారు. అటువంటి మహనీయుని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా జరుపుకోవడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా బీసీ స్టడీ సర్కిల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్లు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న వారికి స్టడీ మెటీరియల్ అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

# సృష్టి మోసాలు నిజమే!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత తాను తప్పు చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించారు. డాక్టర్ నమ్రత అసలు పేరు అట్లూరి నీరజ అని ఆమె ఇచ్చిన కన్ఫెషన్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో మెడిసిన్ చదివిన ఆమె, 1988 బ్యాచ్ మేట్స్‌తో కలిసి సరోగసి దందా చేసినట్లు విచారణలో తేలింది. 2007లో సికింద్రాబాద్‌లో ఫెర్టిలిటీ సెంటర్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. సంతానం కలగని దంపతుల వద్ద నుండి సరోగసి పేరుతో రూ.20–30 లక్షలు వసూలు చేశారు. గర్భిణీ అయిన మహిళలకు డబ్బు ఆశ చూపించి, ప్రలోభపెట్టి.. ప్రసవం తర్వాత వారి నుంచి పిల్లలను కొనుగోలు చేశారు. అబార్షన్ చేసుకోవాలనుకున్న మహిళలకు సైతం డబ్బు ఆశ చూపించి డెలివరీ తరువాత నగదు ఇచ్చి చిన్నారులను కొనుగోలు చేసినట్లు విచారణలో గుర్తించారు. ఆ పిల్లల కొనుగోలులో సంజయ్, సంతోషీ అనే వ్యక్తులు కీలక పాత్ర పోషించారని డాక్టర్ నమ్రత వెల్లడించారు. తన రెండో కుమారుడు ఈ వ్యవహారంలో లీగల్‌గా సహాయం చేశాడని ఆమె చెప్పింది. మొదట విశాఖపట్నంలో ఓ ఆసుపత్రి ప్రారంభించి, దంపతుల నుండి భారీగా డబ్బులు వసూలు చేశారు. తరువాత సికింద్రాబాద్, పలుచోట్ల బ్రాంచులు ఓపెన్ చేసి ఫర్టిలిటీ సెంటర్ పేరిట సంతానం లేని దంపతులను మోసం చేస్తూ వచ్చారు.

### నకిలీ పేరుతో ఫర్టిలిటీ సెంటర్ కార్యకలాపాలు..

పోలీసుల విచారణలో తాను చేసే నేరాలను సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నమ్రత ఒప్పుకుంది. సరోగసి పేరిట సంతానం కలగని వందల మంది దంపతులను మోసం చేసినట్లు ఆమె అంగీకరించారు. బాధిత దంపతలు వద్ద నుంచి గరిష్టంగా రూ.30 లక్షల వరకు వసూలు చేసినట్లు విచారణలో అంగీకరించింది. పక్కా ప్రణాళికతో నిర్వహించిన ఈ దందాలో ఫెర్టిలిటీ సేవల పేరిట అనేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లు వెల్లడైంది. డాక్టర్ అసలు పేరు అట్లూరి నీరజ అయినా, ఆమె "డాక్టర్ నమ్రత" అనే నకిలీ పేరుతో ఇన్నేళ్లపాటు ఫర్టిలిటీ సెంటర్ కార్యకలాపాలు చూసినట్లు తేలింది.

### అరెస్ట్ కాకముందు డాక్టర్ నమ్రత ఇచ్చిన స్టేట్మెంట్..

రాజస్థాన్‌కు చెందిన సోనియా, గోవింద్ సింగ్ తన పై తప్పుడు కేసులు పెట్టారని డాక్టర్ నమ్రత మీడియా ముందు వెల్లడించారు. ఈ దంపతులు ఒక శిశువును దత్తతగా తీసుకోవాలనుకుంటున్నట్టు చెప్పారని, వారి అభ్యర్థన మేరకు మేం శిశువును దత్తత కోసం సిద్ధం చేసామని వెల్లడించారు అయితే, వారి మధ్య వ్యక్తిగత విభేదాలు రావడంతో, దత్తత వ్యవహారాన్ని పక్కన పెట్టి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కేసులు పెట్టారని ఆరోపించారు.

ఫెర్టిలిటీ చికిత్స కోసం వచ్చే దంపతులను సరోగసీ వైపు మళ్లించి, లక్షల రూపాయలు వసూలు చేస్తున్నానన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవేనని తాను ఎప్పుడూ శిశువులను అమ్మకం చేయలేదని, కోవిడ్ సమయంలో కూడా ఈ దంపతుల వల్ల నాకు ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ఇప్పుడు మళ్లీ సరోగసీ పేరుతో దత్తత విషయం చెప్పకుండా నాపై తప్పుడు కేసులు వేస్తున్నారు" అంటూ ఆమె మీడియాతో అన్నారు. ఆ తర్వాత పోలీసు విచారణలు మాత్రం అసలు విషయం చెప్పి తన నేరాన్ని అంగీకరించడం జరిగింది.

### కొనసాగుతున్న విచారణ..

ఈ కేసును ఇప్పటికే నార్త్ జోన్ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈ కేసులో 25 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే, డాక్టర్ నమ్రత అలియాస్ అట్లూరి నీరజపై ఇప్పటికే 15కి పైగా కేసులు నమోదు అయ్యాయి. రాజస్థాన్ దంపతులకు సైతం ఇదే విధంగా సరోగసీ చేశామని, వారికి పుట్టిన సంతానంగా ఇచ్చిన చిన్నారిపై అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్టులు చేపించగా డాక్టర్ నమ్రత, సృష్టి ఫర్టిలిటీ సెంటర్ మోసాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో చేసిన అక్రమాలు, మోసాలపై సైతం పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతోంది.

# హత్యలకు కేరాఫ్ అడ్రస్‌గా సబ్బవరం!

(మొదటి పేజీ తరువాయి)




ఇస్తామని పోలీసుల ప్రకటన కూడా చేయడం జరిగింది. ఇదిలా ఉండగా తాజాగా సబ్బవరం ప్రాంతంలో చిన్నయ్యపాలెం గ్రామం దగ్గర టెర్రకాన్ లేఅవుట్ పొదల్లో 40 ఏళ్ల వ్యక్తి అనుమానాస్పద మృతి సంచలనం రేపింది. ఆ వ్యక్తి మృతి చెంది నాలుగు రోజులు అవుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇదివరకు ఈ ప్రాంతంలో మహిళా మృతి పై విచారణ చేపడుతున్న పోలీసులు నిందితులను పట్టుకోవడంలో మల్ల గుల్లాలు పడుతున్నారు. మృతి చెందిన మహిళ వివరాలను తెలుసుకోవడంలో విఫలమయ్యారు. ఇప్పుడు ఈ పోలీసులకి మరొక కొత్త సమస్య ఎదురయింది. మరొక వ్యక్తి మృతదేహం లభించడంతో ఇప్పుడు ఈ వ్యక్తి మృతి పై విచారణ చేపడుతున్నారు. ఇక్కడ పోలీసు వ్యవస్థ సరిగ్గా ఉంటే నేరాల సంఖ్య తగ్గి ఉండేవి .కానీ పోలీసులు కేసులు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరిగ్గా విచారణ చేయకుండా తాత్సారం చేస్తూ ఉండటంతో నిందితులు తప్పించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు అవుతుంది. నిన్న మిస్టరీ హత్య,నేడు మరో గుర్తు తెలియని మృతదేహం కలకలంతో స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. సంచలన హత్యలకు సబ్బవరం అడ్డాగా మారడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిస్టరీగా మారిన సబ్బవరం గర్భిణీ స్త్రీ హత్య కేసు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. రోజులు గడుస్తున్న కొలిక్కిరాని హత్య కేసు తో పోలీసులు నానా తంటాలు పడుతున్నారు. ఎక్కడో చంపేసి ఇక్కడ పడేశారని ముందే సబ్బవరం సీఐ నిర్ధారణ చేసేశారు!

### సబ్బవరం స్టేషన్ అధికారి పనితీరుపై విమర్శలు!!

రోజులు గడుస్తున్న కేసును చేదించలేకపోతున్న పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. మహిళా మృతి కేసులో ఇంకా నిందితులను వెతికే పనిలోనే పోలీసు బృందాలు ఉన్నాయి. మహిళ శరీరం, ముఖం పూర్తిగా కాలిపోవడంతో, ఆచూకీ కోసం ఆమె ఊహా చిత్రం గీయించి వివిధ స్టేషన్ లకు సబ్బవరం పోలీసులు పంపించడం జరిగింది. పోలీసులు పట్టుకోలేక ప్రజలే పట్టుకోవాలని దానికి 50 వేల బహుమతిని కూడా ప్రకటించారు. ఆరోపణలు ఉన్న అధికారికి ఇక్కడ పోస్టింగ్ ఇవ్వడంతో సబ్బవరంలో క్రైం రేట్ బాగా పెరిగింది అనే ఆరోపణలు వస్తున్నాయి. గత సంచలన రేపిన గెదల రాజు హత్య కేసులో అప్పటి అనకాపల్లి రూరల్ సీఐగా ఉండి,ఆ కేసును నవీరుగార్చేందుకు ప్రయత్నం చేశారని బహిరంగంగా ఆయనపై ఆరోపణలు వచ్చాయి. దానితో అప్పటి సీపీ యోగనంద గెదల రాజు హత్య కేసు ను విశాఖ కు కమిషనరేట్ కు బదిలీ చేసే పరిస్థితి నెలకొంది!

### ఇది సబ్బవరం పోలీసు అధికారుల తీరు...!!

సబ్బవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసిన వారికి తమకు ఎటువంటి న్యాయం జరగడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఏదైనా ఫిర్యాదు కోసం వెళ్తే తమ పట్ల అక్కడ పోలీసులు అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని చెబుతున్నారు. ప్రతి కేసు లో బాధితులకు చుక్కలు చూపిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆ అధికారి అండ చూసుకుని మరింతగా రెచ్చిపోతున్నారని చెబుతున్నారు. ఇక్కడ స్టేషన్ సిబ్బంది తీరు వల్ల ఫిర్యాదుల పరిష్కారం కాకపోగా పెండింగ్ కేసుల సంఖ్య బాగా పెరుగుతుందని బాధితులు తెలియజేస్తున్నారు. డిఐజి,ఎస్పీ దృష్టి పెట్టి ఈ కేసుల విషయం క్షుణ్ణంగా దర్యాప్తు చేయించాలని సబ్బవరం ప్రజలు కోరుతున్నారు.

## అచ్చుతాపురంలో కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుని దర్శించుకున్న ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి కర్ణం ధర్మ శ్రీ



**అచ్చుతాపురం ఆగస్టు 16 మేజర్ న్యూస్:** శనివారం కృష్ణాష్టమి సందర్భంగా అచ్చుతా పురం పంచాయతీ లో ఏర్పాటు చేసిన దేవాది దేవుడు శ్రీ కృష్ణ భగవాన్ నీ దర్శనం చేసుకున్న యలమంచిలి నియోజకవర్గం ఇంచార్జి కర్ణం ధర్మ శ్రీ ఎలమంచిలి నియోజకవర్గ యువజన అధ్యక్షులు సియిద్రి బుజ్జి అచ్చుతాపురం ఎంపీపీ కోన సంధ్యా బుజ్జి మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర రావు, అచ్చుతాపురం వైస్సార్సీపీ యూత్ అధ్యక్షులు కారుకుండి గంగాలీ శ్రీను అచ్చుతాపురం సర్పంచ్ కుంద్రపు విమలనాయుడు గారు గ్రామ పార్టీ అధ్యక్షులు పంచదార్ల రవి, సీనియర్ నాయకులు బలిరెడ్డి శ్రీను మాజీ పిఎసిఎస్ చైర్మన్ వాసుపల్లి శ్రీను సర్పంచ్ లు పంచదార్ల పైడిరాజు కుంద్రపు సత్యారావు, రాజాన నాయుడు బాబు, గొర్లె నూకరాజు,భీముని నాగేశ్వరావు కిల్లడి కృష్ణ గోలగాని నవీన్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## 73వసారి రక్తదానం చేసిన జననేత లాలం చందు

### మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా



**అచ్చుతాపురం ఆగస్టు 16 మేజర్ న్యూస్:** లాలం చందు ఇప్పటివరకు 73 సార్లు రక్తదానం చేశారు కేవలం భక్తదాతగా మాత్రమే కాకుండా జనసేన పార్టీ విజయానికి పాటుపడుతూ పార్టీ కార్యకలాపాల్లో మంచి గుర్తింపు ఉంది పార్టీ రైతత్వానికి అండగా నిలుస్తూ సామాజిక సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల మద్దతును సేకరించడంలో ఎరక పాత్ర పోషిస్తున్నారు జనసేన పార్టీకి దెబ్బతితగా సేవలు అందిస్తున్నారు ప్రత్యేకంగా యువతలో చైతన్యం నూరు పోసే బ్యాంకులో కార్యక్రమాలను చేపట్టి పార్టీ అవిర్భవ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందు ఉండడం విశేషం మెగా ఫ్యామిలీతో మంచి సంబంధాలు కలిగి ఉండటం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో సన్నిహితంగా ఉండటం ద్వారా పార్టీ ఆత్మీయ వర్గంలో చందు గుర్తింపు పొందారు ప్రజల సమస్యలపై స్పందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన లాలంతందు స్థానికంగా విశేష ప్రజాదారులను పొందారు రక్తదానం సామాజిక సేవ రాజకీయ సభ్యత అనే మూడు కోణాల్లో ఆదర్శంగా నిలుస్తున్నారు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు పెద్ద బ్యాంకు సీఈఓ పామునాయుడు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు



**పాయకరావుపేట ఆగస్టు 16 మేజర్ న్యూస్:** కృష్ణాష్టమి పురస్కరించుకొని కృష్ణ వీధిలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో టిడిపి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి చిట్టిబాబు,పెదిరెడ్డి శ్రీను,వల్లా విలియం కేరి, చింతకాయల రాంబాబు,వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**దేవరాపల్లి, ఆగస్టు 16, మేజర్ న్యూస్ :** మండలంలో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవరాపల్లి, రైవాడ, పెదనందిపల్లి, బి.కింతాడ గ్రామాలలో గత మూడు రోజులుగా ఈ కార్యక్రమాన్ని ఆయా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. శ్రీకృష్ణుని ఆలయంలో ధూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరాపల్లి, పెదనందిపల్లి గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు సందర్భంగా బాలగోపాలుడు, గోపిక వేషధారణలో ఉన్న చిన్నారులను ఎమ్మెల్యే బండారు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావులు ఎత్తుకొని ముద్దాడారు. అనంతరం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. రైవాడ గ్రామంలో శ్రీ కృష్ణ యూత్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఎడ్లబండ్లపై శ్రీకృష్ణ విగ్రహాన్ని దేవరాపల్లి నుండి రైవాడ రామాలయం వరకు ఊరేగించారు. బి.కింతాడలో అన్న సమారాధన కార్యక్రమానికి తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, శరఖాన సూర్యనారాయణ, మాడుగుల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, అల్లు శ్రీను, రైవాడ గ్రామ సర్పంచ్ చల్లా లక్ష్మీ నాయుడు, మాజీ ఎంపిటిసి చల్లా నీరజ శ్రీనివాసరావు గ్రామ శాఖ అధ్యక్షులు వారాది రమణ ఆబోతు నానాజీ సీరా సోమేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

## ఉపాధి పథకంలో ముఖ ఆధారిత హాజరు


**రావికమతం ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** మండలంలో ఇకపై చేపట్టనున్న ఉపాధి హామీ పథకం పనుల్లో ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి అని ఏపీవో చిన్నారావు తెలిపారు. ఉపాధి పనుల్లో అవకతవకలకు చెక్కు పెట్టేందుకు ప్రభుత్వం దీనిని అమల్లోకి తీసుకువచ్చిందని చెప్పారు. బినామీ మస్టర్లు, చేసిన పనిని మరొకసారి ప్రతిపాదనలతో సంబంధిత పనులు మంజూరు చేయించుకుని దొంగ మస్టర్లతో నిధులు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు గతంలో సామాజిక తనిఖీలలో బహిర్గతమయ్యాయి. పనిలోకి వచ్చి హాజరు వేయించుకొని వెళ్లిపోయిన కూలీలు కు కూడా వేతనాలు మంజూరు అవుతున్నాయిని, జాబ్ కార్డ్ ఒకరిది అయితే మరొకరు పనిలోకి చేస్తున్నారని, రాజకీయ పరపతి ఉన్న వారికి పనుల్లో పాల్గొన కుండానే మస్టర్లు వేస్తున్నారని ఆరోపణలు కూడ ఉన్నాయి. ఏనాడూ పనిలోకి రాని వారికి కూడా జాబ్ కార్డులు మంజూరు చేయించి వీరి పేరున మస్టర్లు వేస్తున్నారన్న ఫిర్యాదులు మండలం స్థాయి అధికారులకు అందుతూనే ఉన్నాయి. వీటి పైన విచారణ చేపట్టినప్పటికీ అవకతవకలు కొనసాగుతూనే ఉన్నాయి. కొంతమంది క్షేత్రస్థాయి సిబ్బంది కను సన్నల్లోనే ఈ అవకతవకలు జరుగుతున్నాయని కూడా పెద్ద ఎత్తున విమర్శలు, ఫిర్యాదులు అధికారులకు అందుతున్నాయి.. వీటిని అరికట్టేందుకు ఉపాధి హామీ పథకం లో ఇకపై ముఖ ఆధారిత హాజరు రెండు పూటలా తీయాలని నిబంధన అమల్లోకి వచ్చింది. ఈ నిబంధన వలన మండలంలో ప్రస్తుతం ఉన్న 14346 జాబ్ కార్డులలో దొంగ జాబ్ కార్డులు రద్దు అయ్యే అవకాశం ఉంది. ఫలితంగా లక్షల రూపాయలు ప్రభుత్వానికి ఆదా అవుతుంది.

## మూడు సహకార సంఘాల పాలకవర్గాలు ప్రమాణస్వీకారం



**రావికమతం ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** మండలంలో మూడు ప్రాథమిక సహకార సంఘాలకు నామినేట్ కాబడిన పాలకవర్గాలుచే ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు శనివారం ప్రమాణస్వీకారం చేయించారు. సహకార సంఘాల పాలకవర్గాల పదవి కాలం పూర్తి కావడంతో ఇటీవల ప్రభుత్వం పాలకవర్గాలను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. వీరిలో రావికమతం సహకార సంఘ చైర్మన్ గా ఉప్పులూరి నాగేశ్వరరావు, మెంబర్ల గా గల్లా ఎర్రి నాయుడు, సోమిరెడ్డి శివశంకర్ లు చే ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించారు. అలాగే చెనపాజీల సహకార సంఘం చైర్మన్ గా కోన పరదేశి నాయుడు మెంబర్ల గా బంటు నారాయణమూర్తి గొంతిన సత్య రావు లచే ప్రమాణస్వీకారం చేయించారు. మేడివాడ సహకార సంఘం చైర్మన్ గా బిజెపి పార్టీకి చెందిన గూటల చిన్నచే ప్రమాణ స్వీకారం చేయించారు .మెంబెర్ నక్కా వెంకట్రావు లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, మాజీ అధ్యక్షుడు రాజన కొండ నాయుడు మేడివాడ సూపర్ సర్పంచ్ వెంకట నరసింహమూర్తి, రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు



**కశింకోట, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** కశింకోట మండలంలోని తాళ్లపాలెం రన్ వే 5 హోటల్ వద్ద భారత రత్న గ్రహీత, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పేయ్ 7వ వర్ధంతి కార్యక్రమం జరిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగంటి అప్పారావు,మండల అధ్యక్షులు అప్పికొండ అప్పారావు,అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ పంచాద గంగరాజు,మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలపు చిట్టిబాబు,మండల కార్యదర్శి శ్రీనివాస్,మండల యువమోర్చ అధ్యక్షులు అప్పలరాజు,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణానికి

# 25 ఇళ్లు ఎంపిక: ఎండీవో



**రావికమతం ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** మండలంలో వివిధ గ్రామాలలో 25 ఇళ్లకు మరుగు దొడ్లు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎండిఓ ఎన్ సీతారామస్వామి శనివారం తెలిపారు. బహిరంగ మలవిసర్జన అరికట్టేందుకు వ్యక్తిగత మరుగు దొడ్లు లేని ఇళ్ళను గుర్తించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ మేరకు మండలంలో వివిధ గ్రామాల్లో 60 ఇళ్ల కే మాత్రమే మరుగుదొడ్లు లేవని నివేదిక ఇచ్చారని చెప్పారు. వీరిలో అర్హులు 25 మంది మాత్రమే ఉన్నారని వీరికి మాత్రమే మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు ఇస్తామన్నారు. 4ఐ3 అడుగుల విస్తీర్ణంలో మరుగుదొడ్డి నిర్మించుకుంటే 12వేలు రూపాయలు, 4ఐ6 అడుగుల స్థలంలో నిర్మించుకున్న మరుగుదొడ్డుకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు.

## బాబు షూరిటీ–మోసం గ్యారంటీ

## కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన

### : మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, ఆగష్టు 16, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ లు అమలు చేయాలని కోరుతూ ఈ మేరకు ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.ఈ మేరకు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 31వ వార్డు తారకరామ కాలనిలో మాజీ ఎమ్మెల్యే శంభంగి పర్యటించారు. అనంతరం పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు గారి మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు కౌన్సిలర్ చోడగంజి అనసూయ,రాజగోపాల రావు,మాజీ బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

**విజయనగరం క్రైమ్, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగస్టు 16న మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మందుబాబులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకుగాను జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్స్ చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు



నమోదు చేయాలని, పట్టుబడిన మైనర్లుకు, మందుబాబులకు కౌన్సిలింగు నిర్వహించాలని అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా సంబంధిత పోలీసు అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామ శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది డ్రోన్స్ దాడులు కూడా నిర్వహిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తూ, ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్న మందుబాబులపై కేసులు నమోదు చేస్తున్నారు. వాహన తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలానాలను విధిస్తున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా మద్యం సేవించి, వాహనాలు నడిపిన వాహనదారులపై కేసులు నమోదు చేయడం రహదారి భద్రత నియమాలు ఉల్లంఘించిన వారిపై ఈ-చలానాలను విధిస్తున్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 13,260 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి, పట్టుబడిన మందుబాబులకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, ప్రజాశాంతికి భంగం కలిగిం చవద్దని సంబంధిత పోలీసు అధికారులు కౌన్సిలింగు నిర్వహించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.




## బొబ్బిలిలో అన్నదాతల ట్రాక్టర్ల ర్యాలీ

### : పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, ఆగష్టు 16, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి కృతజ్ఞతగా శాసనసభ్యులు ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు (బేబీ నాయన) మరియు బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు ఆధ్వర్యంల శనివారం బొబ్బిలి పట్టణంలో ఘనంగా ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో మాట ఇచ్చిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కూటమి ప్రభుత్వం రైతుల వ్యవసాయ అవసరాల నిమిత్తం వారి ఖాతాలలో ఏడాదికి రూ20,000/- జమ చేయనుంది.. మొదటి విడతగా రూ7,000/- లను రాష్ట్రంలో 47.86 లక్షల రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది..బొబ్బిలి నియోజకవర్గంలో మొత్తం 35,054 మంది రైతులకు రూ24.14 కోట్లను మంజూరు చేసారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ రైతులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు శ్రీ అల్లాడ భాస్కరరావు మరియు శ్రీ చింతల రామకృష్ణ, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ శ్రీ నర్సుపల్లి వెంకటనాయుడు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ గారు, సర్పంచులు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భావితరాలకు స్ఫూర్తి గౌతు లచ్చన్న

### - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్
### - ఘనంగా సర్దార్ జయంతోత్సవం



**విజయనగరం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధులు సర్ధార్ గౌతు లచ్చన్న భావితరాలకు స్ఫూర్తి అని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. ఆయన బడుగు బలహీన వర్గాలకు దిక్సూచి లాంటివారని పేర్కొన్నారు. సర్ధార్ జయంతోత్సవం కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి తరానికి సర్ధార్ గౌతు లచ్చన్న లాంటి మహనీయుల జీవిత చరిత్రలు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం ఎక్కడా రాజీ పడకుండా జీవితాంతం పోరాటం చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. జిల్లాలో గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, గౌతు లచ్చన్న గొప్ప సామాజిక కార్యకర్త అని పేర్కొన్నారు. ఆయన గొప్పతనం భావితరాలకు తెలియజేసేందుకు జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అణగారిన వర్గాలకోసం ఆయన చేసిన సేవలను ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు. అణగదొక్కబడిన బాధితుల పక్షాన అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. ఆయన సమాజానికి చేసిన సేవలను గుర్తించబట్టే, ప్రభుత్వం ఆయన పేరును తోటపల్లి ప్రాజెక్టుకు పెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఉపాధి హామీ ఈసీ నరేంద్రకు బదలీ తప్పదా.!

- కొత్త ఈసీ గా టి.ఎ లలో ఒకరికి అందలం?
- 2023 సీన్ రిపీట్ అయ్యే అవకాశం.!

**మెరకముడిదాం, ఆగష్టు 16, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెరకముడిదాం మండల ఇంజనీరింగ్ కన్సల్టెంట్ అల్లెన. నరేంద్ర కుమార్ కు బదిలీ తప్పదనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఇప్పుడున్న టెక్నికల్ అసిస్టెంట్ లలో ఒకరిని ఈ.సి కుర్చీ ఎక్కించే భాగంలో ఇదంతా జరుగుతున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ కార్యాలయంలో కొన్నాళ్లుగా చెలరేగుతున్న వివాదాలే ఇందుకు కారణం అని తెలుస్తోంది. ఇవి చిలికి, చిలికి గాలివానలా మారి ఈ బదిలీకి కారణంగా తెలుస్తోంది. ఉపాధి కార్యాలయానికి గత రెండేళ్లగా పూర్తి స్థాయిలో ఏపీఓ లేకపోవడంతో ఈ. సి అల్లెన. నరేంద్ర కుమార్ ఏపీఓ గానూ, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ గాను ఇంతవరకూ విధులను విర్వహించారు. అయితే గత



నెలలో ఇంచార్జి ఏపీఓ గా కామేశ్వర రావు" రీ "ఎంట్రీ ఇవ్వడం తో ఉపాధి కార్యాలయ సిబ్బందిలో గ్రూపులు, వివాదాలు ఏర్పడినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరిలో ఒకరి మధ్య ఒకరికి సఖ్యత కొరవడింది. ఉపాధి కార్యాలయం లో ఉన్న ఆ ఇద్దరు ఉద్యోగులు, అభద్రతా భావానికి లోనై" కప్పను చూసినా, పాము"ను చూసినట్లు ఫీలవుతున్నారు. వీరిద్దరు మధ్య మనస్పర్థలు రావడానికి, ముమ్మాటికి టెక్నికల్ అసిస్టంట్లే కారణమని బహిరంగ విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఈ"రొంప"నుండి స్వచ్ఛందంగా ఈ.సి తప్పుకుంటున్నారని, ఒక వాదన ఉండగా, రెండో వాదన వేరేలా ఉంది. "మేజర్ న్యూస్" కు అందిన విరాళాలు ప్రకారం అధికార పార్టీ నాయకులు ఇదే ఆఫీసులో పని చేస్తున్న ఒక టెక్నికల్ అసిస్టెంట్ ను ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ గా నియమించుకొనేందుకు జరిగే ప్రయత్నం లోనే ఈ.సి నరేంద్ర కుమార్ బదిలీకి ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. గత మూడేళ్ల క్రితం ఇంచార్జి ఈ. సి గా ఒక టెక్నికల్ అసిస్టెంట్ ను నియమించి పెద్ద వివాదమే కొని తెచ్చుకొన్నారు. ఆ నేపథ్యంలో అప్పట్లో అర్హత లేని టి.ఏని ఈ. సి గా నియమించి పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణులు ఎదుర్కొన్నారు." ఏప్రిల్ 12 -2023 న అర్హత లేని ఉద్యోగికి అందలం" "ఏప్రిల్ 14- 2023 న టి.ఎ టు ఈ.సి, ఈ.సి టు ఏపీఓ" వంటి వరుస కథనాలు " మేజర్ న్యూస్ "లో రావడంతో డ్వామా పి డి స్పందించి విచారణకు ఆదేశించారు. ఇంచార్జి ఈ.సి గా పనిచేసిన టి.ఎ ను సంతకవిటి మండలానికి బదలీ చేసారు. ఇప్పుడు మళ్ళీ అదే సీన్ రిపీట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ. సి గా అర్హత లేని లేని టి.ఎ ను, ఇంచార్జి గా నియమించే ప్రయత్నం లో మరో కొత్త వివాదం తలెత్తే అవకాశం లేక పోలేదని విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఉపాధి హామీ పథకానికి ప్రోగ్రామింగ్ అధికారి గా ఉన్న ఎంపీడీఓ గొర్లె. భాస్కర రావు కు ఈ వివాదం తెలుసా! తెలియదా! అన్నది వేయిడాలర్ల ప్రశ్నగానే మిగిలిపోయింది. దీనిపై ప్రోగ్రామింగ్ అధికారి అయిన ఎంపిడిఓ స్పందిస్తారా! లేదా! అన్నది కూడా ప్రశ్నార్థకమే. ముమ్ముందు ఉపాధి కార్యాలయంలో ఇంకెన్ని పరిణామాలు చోటు కుంటాయో వేచి చూడాల్సిందే.

## గిరీష్ సేవలకు ఉత్తమ సేవా పథకం



**కొత్తూరు ఆగస్టు 16(మేజర్ న్యూస్):** కొత్తూరు మండలం వసప వి ఆర్ ఓ మరియు కర్లెమ్మ ఇంచార్జి వీఆర్వో గిరీష్ పట్నాయిక్ సేవలను గుర్తింపుకు, ఉత్తమ వీఆర్వో ఎంపిక చేశారు. గిరీష్ సేవలకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. ఆయన రెవిన్యూ గ్రూపులో కాకుండా తన దృష్టి కి ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలు మరియు అధికారులు అభిమానం చూడడం గమనార్హం. గిరీష్ తండ్రి కూడ వీఆర్వో గా పనిచేసేవాడు. ఉత్తమ వీఆర్వో గా ఎంపికైన గిరీష్ కు తహసీల్దార్ కె బాలకృష్ణ, సిబ్బంది తన సహచర వీఆర్వోలు, కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు, వసప సర్పంచ్ వలు రౌతు ఆఫీస్ పలువురు గ్రామస్తులు అభినందనలు తెలియ జేశారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** మండలం ఊడికలపాడు శ్రీరామమందిరంలో శనివారం ఆలయ ధర్మకర్త, భగవద్గీత ప్రచారకర్త సనపల కరుణ్‌కుమార్ ఆద్వర్యంలో శ్రీకృష్ణాష్టమివేడుకలు భక్తులు, గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు, చిన్నారులు శ్రీకృష్ణుడు చిత్రపటాని పల్లకీలో గ్రామంలో గల వీధువీధులలో తిరువీధి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కోటబొమ్మాళి ఆర్యాసమాజం వారిచే గాయత్రీ యజ్ఞం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి ఊయ్యాల సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి భజనకార్యక్రమం చేశారు. కాగా కోటబొమ్మాళి మండల కేంద్రంలో మెయిన్‌రోడ్డు యువత శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఊట్టినికట్టి ఉల్లాసంగా కొట్టి క్రిష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక వంశధార పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికుల వేషదారణలో అందరిని అలరించారు.

## సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో సాయి పాదుకలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక సత్యసాయి మందిరంలో శనివారం 108 దంపతులతో లక్కిడ్రా ఏర్పాటు చేశారు. అయితే విడివిడిగా క్యూపనులు తీయగా కొత్తపేట గ్రామానికి చెందిన జామి రమేష్ దంపతులకు స్వామి వారి పాదుకలు అందాయి. అంతకు ముందు 108 దంపతులచే మహానగర్ సంకీర్తన అంత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. స్వామి దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నగర్ సంకీర్తనలలో లాడి వెంకటరావు, జామి శ్రీధర్ తదితరులు ఉన్నారు.




## ఢిల్లీలో ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న సిడిపిఓ




**సారవకోట, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** సారవకోట మండలం సారవకోట ఐసిడిఎస్ సిడిపిఓ వంశీ ప్రియ కు ఆమె సేవలను ప్రభుత్వం గుర్తించి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా ఈమెకు ఢిల్లీలో ఆగస్టు 15 నాడు శుక్రవారం కేంద్రమంత్రి సావిత్రి ఠాకూర్ మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మరియు మెంబర్ అఫ్ పార్లమెంట్ వారి చేతులు మీదుగాన్యూఢిల్లీలో ఉత్తమ సేవలు కుగాను గుర్తించిమెమెంటో అందించారు సిడిపిఓ వంశీ ప్రియ గతంలో అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి సిడిపిఓ గా విశాఖపట్నం జిల్లా పెందుర్తి సిడిపిఓ గా విధులు నిర్వహించారు ప్రస్తుతం అనకాపల్లి నుండి బదిలీపై శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం కు సిడిపిఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు ఈమె సేవలను గుర్తించి ఏపీ స్టేట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ టు గవర్నమెంట్ ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ సూర్యకుమారి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు ఏపీ స్టేట్ ప్రభుత్వానికి సంబంధి శాఖ ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు తోటి సిబ్బందికి ఈమె అభినందించారు

## డా.లయన్ తెప్పలకు బాల సాహిత్య పురస్కారం



**పలాస, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** స్థానిక జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు, లయన్ డాక్టర్ తెప్పల కృష్ణ మూర్తి కి బాల సాహిత్య పురస్కారం లభించింది.విశాఖపట్నం పౌర గ్రంథాలయం లో శనివారం శ్రీ కృష్ణాష్టమి మరియు ఉభయ తెలుగు రాష్ట్రాల మాస పత్రిక బాల బాట 18 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంపాదకురాలు కొల్లూరు.స్వరాజ్య వెంకట రమణమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పలాస కు చెందిన సీనియర్ రచయిత,జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా.తెప్పల కృష్ణ మూర్తి ని దుశ్శాలువ్వ,పిక,రెండున్నర వేల రూపాయల నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మహా విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్,ఆంధ్ర ప్రదేశ్ సారస్వత పరిషత్ అద్యక్షులు డా.గజల్ శ్రీనివాస్,అనిల్ కుమార్,రచయిత కొలచిన రామ జగన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెప్పల ను పలు సాహితీ ప్రియులు,మిత్రులు అభినందనలు తెలిపారు.

## పాఠశాలకు రూ. 40వేలు వితరణ



**కోటబొమ్మాళి, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు మండలం పొడుగుపాడు ప్రభుత్వం పాఠశాలకు శ్రీజగన్నాథపురం సర్పంచ్ నూక శ్కెలజ సత్యరాజు శనివారం రూ. 40వేలు చెక్కులు పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఎండ భాస్కరరావు, సింగూరు వాసు, కళ్యాణి, అన్నెపు భాస్కరరావు, ఎండ నారాయణ, తిర్లంగి చిన్నప్పుడు , గుంట సోమేశ్వరరావు, సూజాత, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న పోరాటాలు
# భావితరాలకు తెలియాలి

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్**





**శ్రీకాకుళం, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** సర్దార్ గౌతు లచ్చన్న పోరాటాలు భావితరాలకు తెలియాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం డే అండ్ నైట్ కూడలి వద్ద గల ఆయన విగ్రహానికి స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజిలతో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ వేడుకలుగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. జిల్లాలో స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్యోద్యమ సమయంలో మహాత్మా గాంధీ ఎలా చేశారో శ్రీకాకుళం జిల్లాలోనూ అదే ఉద్యమం సాగించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక బీసీ వర్గం కోసం మన పార్లమెంట్, అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత సుప్రీంకోర్టు వరకు కూడా వెళ్ళిందన్నారు. అప్పటి నుంచి బిసి వర్గానికి రిజర్వేషన్ రావడంలో సర్దార్ గౌతు లచ్చన్న కీలకపాత్ర పోషించినట్లు వివరించారు. ఇచ్ఛాపురం నుండి చెన్నై వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న యువతకు, భావితరాలకు సర్దార్ గౌతు లచ్చన్న చేసిన త్యాగాలు గూర్చి తెలియజేయాలన్నారు. ఇలాంటి గొప్ప నాయకులు జిల్లాలో పట్టడం జిల్లాకే గర్వకారణమన్నారు. మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులు మంత్రివర్గంలోని చర్చించి ఇది రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోని జరగాలని, ప్రతి సంవత్సరం జరగాలనే ఉద్దేశం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ కి దానిని గురించి కృషి చేసినటువంటి మంత్రివర్గ సభ్యులు ముఖ్యంగా బీసీ వెల్ఫేర్ మినిస్ట్రీ సవిత, అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నట్లు వివరించారు. ఇచ్ఛాపురం నుండి ఉమ్మడి మద్రాసు వరకు 5 వేల మందితో పాదయాత్ర చేసినట్లు చెప్పారు. సర్దార్ గౌతు లచ్చన్నకు రాజగోపాలాచారితో గారితో ఉన్న అనుబంధాన్ని ఆయన వివరించారు. నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న ఎన్నో పోరాటాలు చేశారన్నారు. స్వాతంత్ర్య ఫలాలు బడుగు బలహీన వర్గాలకు చేరాలనే ఆశయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరము నడుచుకోవాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు కోసం ఎంతో కృషి చేసినట్లు వివరించారు. ఆయన పోరాట పటిమ ప్రతీ ఒక్కరికీ తెలియాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గొండు శంకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసినటువంటి పోరాట యోధుడన్నారు. అన్ని విషయాల్లో కూడా సాక్షాత్తు ఒక స్నేహితుని ఇక్కడికి తీసుకొచ్చి ఎన్జీ రంగా ఎంపీగా కూడా గెలిపించినటువంటి ఉన్నతమైనటువంటి మనసున్న మహోన్నతమైన వ్యక్తి ఈ రోజు శ్రీకాకుళానికి దేశవ్యాప్తంగా పేరుంది అంటే అది సర్దార్ గౌతు లచ్చన్న పేరు తప్పక తప్పదన్నారు. సర్దార్ అనే బిరుదు దేశంలో ఇద్దరికే వచ్చిందని అందులో సర్దార్ వల్లభాయ్ పటేల్, రెండవది సర్దార్ గౌతు లచ్చన్నకు మాత్రమే ఆ బిరుదు దక్కిందంటే అది ఆయన యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి సర్దార్ గౌతు లచ్చన్న చేసిన పోరాలు, నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. చౌదరి బాబ్జీ, రమణమాదిగ, తదితరులు మాట్లాడారు. నివాళులు అర్పించిన వారిలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీవో కె. సాయి ప్రత్యూష, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజి, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనూరాధ, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# దారుణంగా బీపీ కల్లాలు స్మశాన వాటిక పరిస్థితి

## షెడ్ లేక వర్షాకాలం వచ్చిందంటే పరిస్థితులు చాలా దారుణం



**అనందపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మనిషి ఆఖరి ఘట్టంలో సాగనంపేటప్పుడు చివరగా కాటి వరకు తోడుంటారు. అలాంటి స్మశాన వాటిక ను పట్టించుకునే అధికారులు లేకపోవడం చాలా ఆశ్చర్యకరంగా ఉందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కోనేటి వద్ద స్మశానం లో ఒక షెడ్ కూడా నిర్మించలేదంటే ఆశ్చర్యం కలిగిస్తుంది. వర్షాకాలంలో ఉండడానికి ఇబ్బందులు పడుతున్నప్పటికీ కూడా నాయకులు గానీ అధికారులు గానీ ఇక్కడ నిర్మాణం చేపట్టాలని బాధ్యత లేదని తెలుస్తుంది. చుట్టుప్రక్కల గ్రామాలకు ప్రతి పంచాయతీలో స్మశాన వాటిక పరిస్థితి చాలా ఆహ్లాదకరంగా ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం అందుకు విభిన్నంగా చెప్పవచ్చు. విలేజ్ కు నాయకత్వం వహిస్తున్న నాయకులు కూడా ఈ స్మశానంపై దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరమని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి స్మశాన వాటిక షెడ్లు నిర్మిస్తారని ప్రజలు కోరుచున్నారు.

## 12 వార్డులో కృష్ణాష్టమి వేడుకలు



**ఆరిలోవ, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు పెదగదిలి శ్రీకృష్ణ యువజన సేవా సంఘం అధ్యక్షులు ఒమ్మి వెంకట అప్పారావు ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుండే భక్తులు శ్రీకృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా గొలగాని శ్రీనివాస్ హాజరయ్యారు. కృష్ణుని వేషధారణలో మోహిత్ అందరిని ఆకట్టుకున్నాడు. కృష్ణ భజనలు, నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాల్లో అందరినీ అలరించాయి. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో కమిటీ సభ్యులు ధూళి రఘు, బొట్ట రమణ, పెసల శ్రీనివాసరావు, ఒమ్మి ఈశ్వరరావు, కడుపుట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 29వ వార్డులో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**విశాఖపట్నం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కై భూమి మీద అవతరించిన శ్రీకృష్ణ భగవాన్ జన్మదినోత్సవం యావత్ హిందువులకు పర్వదినమని 29వ వార్డు జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ అన్నారు. వెంకటేశ్వర్ నగర్ నందగోపాల యూత్ ఆధ్వర్యంలో ,కలెక్టర్ ఆఫీసు రావి దుర్గా గణపతి ఆలయం వద్ద మరియు పంది మెట్ట యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా అక్కడ జరిగిన శ్రీ కృష్ణ పరమాత్మునికి పూజాది కార్యక్రమాలు లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యావత్ ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. అర్జునునికి శ్రీకృష్ణ భగవానుడు చేసిన గీత ఉపదేశం యావత్ మానవాళికి మార్గదర్శకమని చెప్పారు. భగవద్గీతను అందులో సారాంశాన్ని విద్యార్థి దశనించే పిల్లలకు తెలియజేయాలన్నారు. గీతా పారాయణం ప్రతి ఒక్కరూ చేయాలని తద్వారా మానసిక ప్రశాంతతతో పాటు , మానవ జీవితసారాంశాన్ని తెలుసుకోవచ్చు అన్నారు. ధర్మ పరిరక్షణ కోసం అవతరించిన శ్రీకృష్ణ భగవానుని జన్మదినాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కాగా జన్మాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణునిగా, గోపికలుగా చేసిన వేషధారణలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి అని తెలిపారు. ఈ సమస్త జగత్తు మీద శ్రీ కృష్ణ భగవానుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మన్యాల శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## ఆరిలోవలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### - హాజరైన ఆరిలోవ పోలీస్ స్టేషన్ సిఐ హెచ్ మల్లేశ్వరరావు



**ఆరిలోవ, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు ఆరిలోవ కాలనీ దుర్గా బజారు లో గల నాయుడు పోలి క్లినిక్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు రాపేటి సన్యాసిరావు జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఎం.జి.ఎం సెవెన్ హిల్స్ మార్కెటింగ్ మేనేజర్ రామ్ మనోజ్ నేతృత్వంలో డాక్టర్ శ్రీనివాస్, సిబ్బంది రోగులకు బిపి, షుగరు, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరిలోవ పోలీస్ స్టేషన్ సీఐ హెచ్ మల్లేశ్వరరావు, ఎస్ ఐ రామ్ దాస్, ఎర్ని దుర్గ నగర్ గ్రామ అధ్యక్షుడు పిఐ బాలరాజు హాజరయ్యారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ ఆర్.ఎస్ నాయుడు ను సీఐ అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు పి ఐ బాలరాజు మాట్లాడుతూ డాక్టర్ నాయుడు గత 24 ఏళ్లగా పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని, అంతేకాక ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు తన వంతు సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. శిబిరానికి గ్రామాల్లో నుంచి 120 మంది పైగా రోగులు వివిధ పరీక్షలు చేయించుకున్నట్లు నిర్వాహకులు డాక్టర్ ఆర్ఎస్ నాయుడు తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**విశాఖపట్నం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** శ్రీ స్వామి వివేకానంద సంస్థ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ భగవానుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు ఈ వేడుకకు హాజరయ్యారు. 39 వ వార్డు కార్పొరేటర్ సాదిక్, 32 వ వార్డు కార్పొరేటర్ కందుల .నాగరాజు , 38వ వార్డు కార్పొరేటర్ గోడి. నరసింహ చారి వన్ టౌన్ సీఐ జి. దేవుడు బాబు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు ప్రముఖులకు శ్రీకృష్ణుని చిత్రపటాన్ని సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు అందజేశారు.

# రెండు లారీలు ఢీ

## డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



**భీమిలి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** భీమిలి జోన్ వలందపేట జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. వలందపేట జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుండి వస్తున్న పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన మరో లారీ బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం నుజ్జు నుజ్జయింది. డ్రైవర్ విక్రమ్ (25) క్యాబిన్‌లో ఇరుక్కుపోయి రక్షించండని కేకలు వేశారు. హైవే పెట్రోలింగ్ పోలీసులు సకాలంలో స్పందించి స్థానికుల సహాయంతో డ్రైవర్‌ను బయటకు తీశారు. స్వల్ప గాయాలైన డ్రైవర్ను చికిత్స నిమిత్తం అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు.

## సిరసపల్లి కుంచిరాజుకు ఘన నివాళి



**గాజువాక, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** ఉక్కు విశ్రాంత ఉద్యోగి , చిన గంట్యాడ సీపీఐ శాఖ సభ్యురాలు సిరస పల్లి కుమారి భర్త సిరసపల్లి కుంచిరాజు మృతి పట్ల సిపిఐ జిల్లా సమితి నివాళులు అర్పించింది . కుంచిరాజు సంస్మరణ కార్యక్రమం గాజువాక 72 వ వార్డు చిన గంట్యాడ లో జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.రెహ్మాన్ మాట్లాడుతూ సిరస పల్లి కుంచిరాజు మృతి బాధాకరమని అన్నారు . ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జీ వి ఎం సి సిపిఐ ఫ్లోర్ లీడర్, వార్డు కార్పొరేటర్ ఏ జె.స్టాలిన్ , జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ , కార్యవర్గ సభ్యులు ఎం.మన్మధ రావు , ఎస్. నాగ భూషణం , కె. వనజాక్షి , జిల్లా సమితి సభ్యులు జి. ఆనంద్ , జి.రాంబాబు , కాసుబాబు ,జి.జయ , నాయకులు అప్పా రి విష్ణు మూర్తి , బి. పుష్పలత పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారికి తులసీదళార్చన



**విశాఖపట్నం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం అమ్మవారికి తులసీదళార్చన ను నిర్వహించారు. అలాగే ఉదయ మధ్యాహ్న సాయంత్రం సమయాల్లో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు జరిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.




## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### మంచుపల్లి శ్రీ రాములు ఆధ్వర్యంలో





**పార్వతీపురం, ఆగష్టు 16, మేజర్‌న్యూస్:** పార్వతీపురం శ్రీకృష్ణ ఆలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంచుపల్లి శ్రీరామ్ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నపిల్లలంతా శ్రీకృష్ణుని వేషంలో అందరి చూపరులలో అలరిస్తూ నాట్యం చేశారు. శ్రీకృష్ణుడు పాటలు పాడారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ మంచుపల్లి శ్రీరామ్ మూర్తి హిందీ మాస్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసం శుక్లపక్షం అష్టమి తిథినాడు కృష్ణాష్టమి పండుగను జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. శ్రావణమాసం శుక్లపక్షం స్థితి కారకుడైన శ్రీ విష్ణువు 8 వ అవతారం ఎత్తి అష్టమి అర్ధరాత్రి కారాగారంలో శ్రీకృష్ణుడు దివ్య రూపంలో నేల మేఘశ్యాముడు రూపంలో జన్మిస్తాడు అని ఆయన తెలిపారు. ఆయన దైవానికి, దేవకీకి ఆజ్ఞాపిస్తారు. నేను ఈ లోకానికి ధర్మస్థాపనకు, దృష్టిలను సంహరించడానికి సజ్జనులలో బోధించడానికి యమునా నది దాటి శ్రీకృష్ణ జన్మస్థానానికి చేరవేయాలి అన్నారు హనీ శ్రీకృష్ణుడు తెలిపారు ఆయన తెలియజేశారు.

# భావితరాలకు స్ఫూర్తి.. గౌతు లచ్చన్న

### శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర



**పార్వతీపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** భావితరాలకు స్ఫూర్తిదాయకం సర్దార్ గౌతు లచ్చన్న అని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడు, సామాజిక కార్యకర్త డా.సర్దార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు. దూరదృష్టి, దృఢమైన గాంధేయవాదంతో అంటరాని తనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. హరిజన సేవా సంఘాన్ని స్థాపించి, వారి కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుకుగా పనిచేశాడని తెలిపారు. రైతు రక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అఖిల భారత కిసాన్ సభను నిర్వహించిన ఘనత ఆయనిదేనని తెలిపారు.రైతులు, గిరిజన సంఘాలకు అండగా నిలవడమే కాకుండా రైతుల హక్కులను కాపాడటానికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

## " ప్రజా దర్బార్ "నిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు అందించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే జగదీశ్వరి సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియెజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

## భారీ వర్షాలకు రెండు ఇల్లు నేలమట్టం

### పరిశీలించిన తాసిల్దార్ శేఖరం




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గాను మండలంలో రెండు ఇల్లు కొంతమేరకు నేలమట్టం అయ్యాయని తాసిల్దార్ నిమ్మక శేఖరం తెలిపారు. ఈ మేరకు మండలంలో శుక్రవారం వేకువ జామున దుమ్మంగి గ్రామంలో తోయక శాంతమ్మ, రంగారావు లకు చెందిన రేకు ఇల్లు 50 శాతం మేరకు కూలిపోయిందని, అలాగే జొల్లగూడ గ్రామానికి చెందిన నిమ్మల దారులీ, మంగ అనే వ్యక్తులకు చెందిన స్లాబ్ ఇల్లు కూడా పాక్షికంగా కూలిందని అన్నారు. కూడిన ఇల్లును పరిశీలించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని తాసిల్దార్ శేఖరం తెలిపారు. ఈయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. శివరామకృష్ణ, వీఆర్వో గౌరమ్మ, తదితరులు ఉన్నారు.

# తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



### - కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ
### - అదిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**గరుగుబిల్లి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలోని పవిత్ర నాగవలినదీ తీరమున వేంచేసి యున్న ప్రముఖ పుణ్యక్షేత్రం, కలియుగ ప్రత్యక్ష దైవం, ఉత్త రాంధ్రలో చినతిరుపతిగా పేరుగాంచిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, మంగళశాసనము లు, తదితర పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం భక్తులకు సర్వదర్శనం కార్యక్రమానికి అను మతించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి వి సూర్య నారాయణ తెలిపారు. ఈకార్యక్ర మంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు,మార్కొండ మురళి నాయుడు, పెడారపు పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణలో జీవీఎంసీ అప్రమత్తం
## కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** భారీ వర్షాలు, వరదలు, గాలివానలు, వడగళ్ల వాన వంటి సహజ విపత్తులను సమర్ధంగా ఎదుర్కొనేందుకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అన్ని విభాగాలు తక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశిస్తున్నట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ భారత వాతావరణ శాఖ -అమరావతి వాతావరణ కేంద్రం సమాచారం మేరకు రాష్ట్రంలో వర్షాలు అధికంగా కురుస్తున్నాయని, మూడు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విశాఖ నగరంలో భారీ వర్షాలు,ఉరుములు, మెరుపులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ఇప్పటికే జీవీఎంసీ అప్రమత్తంతో ముందస్తుగా ప్రత్యేక చర్యలను చేపట్టిందన్నారు. కొండవాలు, లోతట్టు, మురికివాడ ప్రాంతాల ప్రజలకు రక్షణ కల్పించే దిశగా శిధిలావస్థలోనున్న భవనాలను గుర్తించి నగరంలో గల పటిష్టమైన సామాజిక భవనాలు, పాఠశాల భవనాలను అత్యవసర ఆశ్రయాలుగా సిద్ధం చేసామని,నగరంలో డ్రైనేజీ లైన్లు, మేన్ హెూల్స్ , అధికంగా నీరు పారే ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవడమైనదని ,త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ,అలాగే నీటి కాలుష్యం జరగకుండా చర్యలు చేపట్టాలని ,వర్షాల కారణంగా దెబ్బతిన్న వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయడం , కూలిన, విరిగిపడిన చెట్లను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టడమైనదని, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున నగరంలో శిధిలావస్థలోనున్న హెూర్డింగులను గుర్తించి వాటిని వెంటనే తొలగించే ప్రక్రియ చేపట్టాలని, అగ్ని ప్రమాదాలు సంభవించినట్లయితే ప్రజల రక్షణ దిశగా జీవీఎంసీ రీజినల్ అగ్నిమాపక అధికారి తగు చర్యలు చేపడుతున్నారని,అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తో అవసరమగు తక్షణ చర్యలు చేపట్టాలని, అలాగే వర్షాలు కారణంగా అప్రమత్తంగా ఉండేందుకు జీవీఎంసీ వాహనాలను, జనరేటర్ లను, చెట్లను తొలగించే యంత్రాలను, జెసిబిలను, ట్రక్కులను, ఇంధనాలను , సమాచార రేడియో హ్యాండ్ సెట్ లను, తదితర అవసరమగు పరికరాలను సిద్ధం చేయాలని, అలాగే జోనల్, సచివాలయ పరిధిలో గల అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని రక్షణ చర్యలు దిశగా సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ అధికారులకు, ఇంజనీర్లకు, జోనల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేయడమైనదని కమిషనర్ తెలిపారు. అలాగే ప్రజా అవగాహన దిశగా నగరంలో గల ప్రజలు గృహాల్లో విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వాడాలని, పిల్లలను నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆడనివ్వకూడదని,వర్షపు నీటిలో ప్రయాణం చేయకుండా ఉండాలని , చెట్లు,హెూర్డింగులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు క్రింద,శిధిలావస్థ భవనాల్లో ప్రజలు ఉండరాదని ప్రజలకు కమిషనర్ సూచించారు. అత్యవసర సహాయ కేంద్రంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు జీవీఎంసీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే జీవీఎంసీ కంట్రోల్ రూమ్ లో గల టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 కు ప్రజలు సమాచారం తెలిపి సంప్రదిం చాలని, అలాగే జోనల్ కార్యాలయాల్లో కూడా సంప్రదించవచ్చునని ,జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది సమన్వయంతో ప్రజలకు తక్షణ సహాయం అందిస్తారని కమిషనర్ తెలిపారు.

### రూ. 75 లక్షలతో అభివృద్ధి పనులకు
# మేయర్ శంకుస్థాపన




**విశాఖపట్నం, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వము యొక్క ప్రధాన కర్తవ్యం అని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన 4 వ జోన్ 30వ వార్డు పరిధిలో సుమారు 75 లక్షల వ్యయంతో తాగునీటి పైప్లైన్లు,, భూగర్భ డ్రైనేజీ పనులకు విశాఖ దక్షిణం నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వార్డ్ కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం, టిడిపి నాయకులు సీతం రాజు సుధాకర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు. విశాఖ నగర అభివృద్ధి తోపాటు సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని కొనియాడారు. 30 వ వార్డులో ఏవీఎన్ కాలేజీ సమీపంలో ఉన్న పంపు హౌస్ నందు రూ. సుమారు 37.25 లక్షల వ్యయంతో చంద్రబాబు నాయుడు కాలనీ, కోడిపందాల వీధి, జాలారిపేట, పిల్ల అప్పన్న క్లబ్ రోడ్డు తదితర ప్రాంతాలలోని నీరు కలుషితం కాకుండా ప్రజలకు మెరుగైన తాగునీరు అందించేందుకు నూతన పైపులైన్లను ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.

# విశాఖలో భారీ వర్షం..

- మునిగిన లోతట్టు ప్రాంతాలు
- చెరువులుగా మారిన రహదారులు
- వాహనదారుల అవస్థలు

(మేజర్ న్యూస్, విశాఖపట్నం)



ఒడిశా-ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అల్పపీడనం బలహీనపడటంతో విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరించడం జరిగింది. గంటకు 40 నుంచి 50 కి. మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు చెప్పారు. ఈ క్రమంలో శనివారం రాత్రి విశాఖలో భారీ వర్షం కురిసింది.వర్షం కారణంగా కొన్ని గంటలపాటు నగర జనజీవనం స్తంభించిపోయింది. నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. రహదారులు చెరువులుగా మారాయి.కొన్నిచోట్ల మోకాళ్ళ లోతు వరకు నీళ్లు వచ్చి చేరాయి. ఉరుములు పిడుగులతో నగర వాతావరణం బీభత్సంగా మారింది. దీంతో చాలా మంది ప్రజలు బయటకు వెళ్లడానికి వెనుకంజ వేశారు. అప్పటికే బయటకు వెళ్ళిన వారు ఆ వర్షంలో తడుస్తూ జలమయమైన రహదారులతో తమ వాహనాలు నడిపేందుకు పలు అవస్థలు పడ్డారు. జగదంబా నుంచి పూర్ణ మార్కెట్ వరకు అలాగే వెలంపేట, ఇందిరా ప్రియదర్శిని స్టేడియం రోడ్డు,చావుల మధుము, కాన్వెంట్ జంక్షన్, జ్ఞానాపురం, కంచరపాలెం, బీచ్ రోడ్డు వంటి ప్రాంతాలు పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయాయి. దీనికి తోడు మురుగు కాలవలు పూర్తిగా వరుసకు నీరుతో నిండిపోయి ఆ నీరు బయటకు రావడంతో రోడ్ల మీద మరింతగా వర్షపు నిలిచిపోయింది. కొన్ని ప్రాంతాలలో మురుగనీరు ఇళ్లల్లోకి వెళ్లిపోయింది. నగరంలోని పలు మురికివాడ ప్రాంతాలలో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. శనివారం ఉదయం కొద్దిపాటి వర్షం పడినప్పటికీ ఆ రాత్రి అయ్యేసరికి వర్షపు జోరు మరింత పెరిగింది. రాత్రి 7:30 గంటల నుంచి 10 గంటల వరకు నిర్విరామంగా నగరంలో వర్షం పడుతూనే ఉంది. భారీ వర్షాలకు ఎక్కడకక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది. అటు జగదంబ జంక్షన్ అలాగే పూర్ణ మార్కెట్ అదే విధంగా మద్దిలపాలెం జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, హనుమంతు వాక జంక్షన్, కార్ షెడ్ వంటి ప్రాంతాలలో ఈ వర్షం కారణంగా భారీ ట్రాఫిక్ ఏర్పడింది. ట్రాఫిక్ రద్దీలో ఇరుక్కుపోయిన వాహనదారులు పలు అవస్థలు పడ్డారు. ఆదివారం కూడా భారీ వర్ష సూచన ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా శనివారం పార్వతీపురం మన్యం జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్, ఆదివారం విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం అధికారిణి సుధా వల్లీ తెలిపారు.




## భావి తరాలకు స్ఫూర్తి సర్దార్ గౌతు లచ్చన్న



**కొత్తూరు, ఆగస్టు 16, (మేజర్ న్యూస్):** సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి దాయాకమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ మూర్తి అన్నారు. పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన సర్దార్ గౌతు లచ్చన్న 116జయంతి కార్యక్రమంలో కలమట పాల్గొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల లు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ తర్వాత సర్ధార్ బిరుదు తో సార్ధకం చేసుకొన్న వ్యక్తి గౌతు లచ్చన్న అని కొనియాడారు.అంతటి మహెూన్నత వ్యక్తి మన జిల్లా కావడం జిల్లా ప్రజానీకం అదృష్టం మన్నారు. స్వాతంత్ర్య పోరాటం,రాజకీయ ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించిన స్వర్గీయసర్ధార్ గౌతు లచ్చన్న ఆశయాలు ప్రతీ ఒక్కరు ఆదర్శం గా తీసుకోవాలని ప్రతీ ఏటా లచ్చన్న జయంతి కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జిల్లా ప్రజానీకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.1909 ఆగస్టు 16 న్ సోంపేట మండలం బారువ లో నిరుపేద కల్లు గీత కార్మిక కుటుంబంలో జన్మించిన ఆయన చదుకొనే రోజుల్లో గాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమ పోరాటం పై ఆకర్షతుడై వివిధ ఉద్యమాలకు నాయకత్వం వహించి తొమ్మిది నెలలు జైలు జీవితం అనుభవించారని అన్నారు. .పలాస లో అఖిల భారత కిసాన్ సభ నిర్వహించడం తో ప్రజల చేత సర్ధార్ బిరుదు పొందారని అన్నారు, .ఇచ్చాపురం నుండి మదరాసు వరకు పాదయాత్ర నిర్వహించారు. 1952 నుండి తెలుగుదేశం ఆవిర్భావం వరకు శాసన సభ సార్వత్రిక ఎన్నికల్లో రెండు సార్లు మినహా ఏడు సార్లు ఎమ్మెల్యే గా విజయం సాధించారని అన్నారు. 1967 లో యంపి గా విజయం సాధించి, గురువు రంగా కోసం వదులు కొన్నారని అన్నారు.సర్ధార్ జయంతి అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమని ఆయన మనవరాలు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డెప్యూటీ సి యం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు కలమట తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ యల్ భగవాన్ దాసు నాయుడు,ఎద్దు శ్రీనివాసరావు, తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం



**నరసన్నపేట ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** నరసన్నపేట తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను నరసన్నపేట శ్రీ శయన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరము శ్రీ శయన సంఘ ప్రతినిధి టి.వి. చంద్రమోహన్ దేవ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడుగా, శాసనసభ్యులుగా,మంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, గౌతు లచ్చన్న రాష్ట్ర అభివృద్ధిలో ఎన్నో సేవలు అందించారని, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న గౌతు లచ్చన్న జయంతి కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని, కూటమి ప్రభుత్వ నిర్ణయానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శ్రీశైల సంఘ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసైన సంఘ ప్రతినిధులు దంత శ్రీనివాసరావు, బొంతల సింహాచలం, వంకతాటి దాలి రాజు, దండుపాటి రాధాకృష్ణ, డొంకాన మణికంఠ, కోల సింహాచలం పాల్గొన్నారు.

## గౌరవ వేతనం పేరుతో శ్రమదోపిడి...!

### మధ్యాహ్న భోజన వంట నిర్వాహకుల ఆవేదన...

### కనీస వేతనాలు అందించాలి..

### యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు అల్లు మహాలక్ష్మి డిమాండ్..



**నరసన్నపేట ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆయాలు సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులకు, శానిటేషన్ కార్మికులకు (అయా) లకు గౌరవ వేతనం 20000 /- అమలు చేయాలని , 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు అల్లు మహాలక్ష్మి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆర్.సురేష్ బాబు నరసన్నపేట మండల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అల్లు మహాలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, గౌరవ వేతనాల పేరుతో తీవ్రంగా శ్రమదోపిడి చేస్తున్నాయని గత 25 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన వంట కార్మికులకు, గత 7 ఏళ్లుగా పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అతి తక్కువ గౌరవ వేతనమిస్తూ పని చేయించుకోవడం సరైనది కాదని పనికి తగ్గ వేతనాన్ని ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు తొలగింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని, కార్మికులకు పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని రెండు జతల యూనిఫాం ఇవ్వాలని ఆరోగ్య బీమా కల్పించాలని గౌరవ వేతనం పెంపుదల చేసి వాళ్లను గౌరవంగా బ్రతికేటట్లు ప్రభుత్వాలు చూడాలని డిమాండ్ చేశారు ఆగస్టులో జరుగు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర, జిల్లా మహాసభల్లో ఈ క్రింది డిమాండ్లపై చర్చించి భవిష్యత్తు పోరాటాలను రూపొందిస్తామని కావున సెప్టెంబర్ లో జరుగు జిల్లా మహాసభకు మండలం నుండి ఎక్కువ మంది కార్మికుల హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు ఈ క్రింది డిమాండ్లను ఉంచారు. 1)గౌరవ వేతనం రూ 20000 /- కు పెంచి అమలు చేయాలి, 2) 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి, ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు బిల్లులు చెల్లించాలి 3)మెనూ చార్జీలు ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ.30/-లు ఇవ్వాలని కోరారు. 4)గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చెయ్యాలి వంటకు కావలసిన మౌలిక వసతులు కల్పించాలి. 5)10 నెలలకు వేతనాలు చెల్లిస్తున్నారని 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని 6) ఇఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలి వంట చేసేటప్పుడు ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబానికి 20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి, 7) నెలకి ఒక సెలవు మంజూరు చేయాలి 8)పెరిగిన ధరలకు కాగుణంగా బడ్జెట్ పెంపుదల జరగాలి 9) రాజకీయ జోక్యం, అక్రమ తొలగింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని 10)పథకాన్ని ప్రైవేటు ఏజెన్సీ లకు, కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలనే ఆలోచన మానుకోవాలి, కేంద్రీకృత వంటశాల ఆలోచన విరమించుకోవాలి పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి 11)కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు, రెండు జతల యూనిఫాం ఇవ్వాలి 12)రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి, మట్టి ఖర్చులు (దహన సంస్కారాలకు )ఇవ్వాలి ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు ఎ.రాధ, ఆర్.కాంతమ్మ, నాగమణి రత్నం, సూరమ్మ, విజయకుమారి సరస్వతి, సుమలత, సంతోషికుమారి, జ్యోతి, నవీనా, దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## కొత్తపల్లిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కోటబొమ్మాళి ఆగస్టు 16, మేజర్ న్యూస్:** మండలం కొత్తపల్లి గ్రామంలో వెలిసియున్న రాధాకాంతస్వామి ఆలయంవద్ద శ్రీకృష్ణ అష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సారవకోట మండలం మదనాపురం గ్రామ ఎక్స్ సర్పంచ్ కోనారి సింహాచలంను ఉట్టి కొట్టే కార్యక్రమాన్నికి ఆహ్వానించారు. సారవకోట మండలం మదనాపురం గ్రామం ఎక్స్ సర్పంచ్ కోనారి సింహాచలం ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా ఉట్టికొట్టేరు.

## అట్టాడ కామేశ్వరరావుకు ప్రతిభ పురస్కారం



**నందిగాం, ఆగస్టు 16 మేజర్ న్యూస్:** నందిగామ మండలం నందిగాం మండలానికి చెందిన ఏపీఎస్పీ హెడ్ కానిస్టేబుల్ అట్టాడ కామేశ్వరరావు సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం విజయనగరం జిల్లాలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మరియు జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ,ఎస్పీ నవీన్ జిందాల్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా అందజేశారు. కామేశ్వరరావు పోలీస్ శాఖలో 25 ఏళ్లుగా పలు రంగాల్లో సేవలు అందిస్తున్నారు ప్రస్తుతం విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగంలో సేవలకు గాను ఈ పురస్కారం అందుకున్నారు. అంతకుముందు నక్సల్స్ ఏరివేతలో, విఐపి సెక్యూరిటీ వింగ్ లో మరియు పలు విభాగాల్లో అద్భుతంగా సేవలు అందించారని తెలిపారు .ఈ పురస్కారం అందుకోవడానికి ముఖ్య కారణం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ బర్ల ప్రసాదరావు సహకారం ఉన్నదని తెలిపారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ సూర్య నారాయణ స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర విజిలెన్స్ కమీషనర్ అనిల్ చంద్ర పునేఠా



**శ్రీకాకుళం,ఆగస్టు,16, మేజర్ న్యూస్:** రాష్ట్ర విజిలెన్స్ కమీషనర్ అనిల్ చంద్ర పునేఠా శనివారం జిల్లాలోని అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకొని వేద పండితులు ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం కలెక్టర్ బంగ్లా వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామి వారిని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష లు మర్యాద పూర్వకంగా కలిశారు.అనిల్ చంద్ర పునేఠా 1984 బ్యాచ్ ఐ ఎ ఎస్ అధికారి,గతంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ గా, భూ పరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ (సి సి ఎల్ ఎ) గా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పలు హెూదాలలో పనిచేశారు. పదవీ విరమణ అనంతరము విజిలెన్స్ కమిషనర్ గా 30 అక్టోబరు 2024 నియమితులయ్యారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**పలాస, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** పలాస మండలం రామ కృష్ణా పురంలో గల శ్రీ సత్య సాయి విద్యావిహార్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కె.వి.గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కృష్ణ జన్మాష్టమి విశిష్టత ను విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు తాళాసు శ్రీనివాస్,కె.వి.రామకృష్ణ, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి, ఉపాధ్యాయులు అనుదీప్,సూర్యతేజ,దాలేటి, లావణ్యక్రిష్ణ,వార్డెన్స్ మౌనికా,చంద్రశేఖర్,అనిత తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

**శ్రీకాకుళం, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవం (గురుపూజోత్సవం) సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17వ తేదీ నుండి 24వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు అన్నారు.అర్హత గల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సంబంధిత మండల విద్యాశాఖ అధికారుల ద్వారా దరఖాస్తులు సమర్పించవలెనని, జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను సంబంధిత ఉపవిద్యాశాఖ అధికారులకు సమర్పించవలెనని తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నేరుగా దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. సవివరమైన మార్గదర్శకాలు మరియు నిర్ణీత దరఖాస్తుల నమూనాలు అన్ని మండల విద్యాశాఖ అధికారుల వద్ద లభ్యమవుతాయని మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 9492423420 లో సంప్రదించాలని వివరించారు.

## బాబు షురూటీ -మోసం గ్యారంటీ గ్రామ రచ్చబండ కార్యక్రమం

### ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కర్ణం ధర్మ శ్రీ



**అచ్చుతాపురం ఆగస్టు 16 మేజర్ న్యూస్:** యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కరణం ధర్మశ్రీ "బాబు షురూటీ మోసం గ్యారంటీ" గ్రామ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా 10వ రోజుముందుగా జంపపాలెం తర్వాత తురంగలపాలెం మరియు షేకాలి పాలెం గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలమంచిలి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే ,మాజీ చీఫ్ విప్, కరణం ధర్మశ్రీ గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు . గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అలాగే వైసీపీ బలోపేతం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోధేపు గోవింద్, బోద్ధపు ఎర్రయ్య దొర, జడ్పిటిసి సేనాపతి సంధ్యా రాము కో ఆప్షన్ సభ్యులు దూది నరసింహమూర్తితో పాటు ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, స్థానిక వైసీపీ నేతలు,ఎల్లపు శ్రీరాములు , మహేశ్ , తురంగలపాలెం సర్పంచ్ శాంతి శంకర్ వైస్ ప్రెసిడెంట్ రమణాజీ షేక్ అలీ పాలెం ప్రెసిడెంట్ తోకల రాజు మరిసా అప్పారావు సీనియర్ నాయకులు, సన్యాసిరరావు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**విశాఖపట్నం, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** శ్రీ కృష్ణ జన్మా ష్టమి సందర్భంగా పు రుషోత్తపురంలో వేం చిసిన శ్రీ వేణు గోపా లస్వామి ఆల యంలో వేడుకలు ఘనంగా జరిపారు. ఉదయం నుంచి అర్చనలు, అభి షేకాలు, వస్త్రాలంకరణ, వివిధ రకాల పుష్పాలు, తులసీ మాలలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. అనంతరం శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు శ్రీ కృష్ణ, రాధ, గోపికల వేషధారణలు వేశారు. క్రిష్ణాష్టమి పురస్కరించుకొని జరిగిన వేడుకలలో పెందుర్తి టీడీపీ ఇన్ చార్జు ,ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి ,94 వ వార్డ్ కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చందూ యాదవ్, ఉపాధ్యక్షులు చీర అప్పల రాజు , పిల్లల శ్రీనివాసరావు ,ఆబోతు శ్రీను , ఆబోతు రమణ, యలమంచలి శ్రీను, పిల్లల అప్పలరాజు బమ్మిడి సత్తిబాబు , పిల్లల శ్రీను , బమ్మిడి బాలాజీ , దొరబాబు , గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం జరిగిన ఉట్టి కొట్టే వేడుకలో అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. పురుషోత్తపురం గ్రామ యువత ఉట్టి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం తగదు



**ఆమదాలవలస, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** పొందూరు కేజీబీవీ ప్రిన్సిపాల్ సౌమ్య ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ పై నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి అన్నారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే రవికుమార్ పై తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ తన 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏరోజు కూడా మహిళలు పట్ల అనుచితంగా ప్రవర్తించలేదని అన్నారు. ప్రిన్సిపల్ సౌమ్య పొందూరు కేజీబీవీ పాఠశాలలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ తప్పులను ఎమ్మెల్యే ప్రశ్నించారనే అక్కసుతో ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆమదాలవలస నియోజకవర్గంలో తాళ్లవలస, కొల్లివలస, లోలుగు తదితర మండలాల్లో కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని, ఏ పాఠశాలలో లేని అవినీతి ఆరోపణలు ఒక్కపొందూరు మండలంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో అక్రమాలు ఉన్నాయని తెలిపారు. ప్రిన్సిపల్ సౌమ్య ఒక అధికారిగా కాకుండా వైకాపా నాయకులతో మీడియా సమావేశంలో పాల్గొనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఉద్యోగానికి రాజీనామా చేసి వైకాపాతో పని చేయాలని హితవు పలికారు. అనారోగ్య కారణాలతో సెలవులో ఉన్న ప్రిన్సిపాల్ సౌమ్య ఆరోజు మీడియా సమావేశంలో పాల్గొనటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మహిళల పట్ల ఎంతో గౌరవంతో నడుచుకుంటున్న ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణ చేయడం ప్రిన్సిపాల్ మానుకోవాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ సౌమ్య పై పొందూరులో అనేక అక్రమ ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. సౌమ్య ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి ప్రభుత్వ నిబంధనలు కూడా తుంగలో తొక్కి తనను ప్రశ్నించిన వారిపై దళిత మహిళ అనే గర్వంతో అహంకారంతో చాలామందిని వేధింపులకు గురి చేసిందని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాల పరీక్ష విధానములో కూడా సౌమ్య అవినీతి చేశారని వివరించారు. ప్రిన్సిపాల్ గతంలో రణస్థలం కేజీబీవీ పాఠశాలలో హుదూద్ తుఫాన్ ప్రకృతి వైపరీత్యం సంభవించిన పాఠశాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఈమె నిర్లక్ష్యాహంకారముతో పాఠశాలలకు వెళ్లకుండా తన ఇంటి వద్దనే ఉండిపోతే నాలుగు రోజులు పిల్లల ఆహారం లేక చీకటిలో భయంగా గడిపారని, స్థానిక నాయకులు ప్రశ్నిస్తే వారిపై కూడా అట్రాసిటీ కేసులు బనాయించి వారిని కూడా వేధించారని అన్నారు. అప్పట్లో ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి సౌమ్యను సస్పెండ్ కూడా చేశారని అన్నారు. జిల్లా మానిటరింగ్ ఎస్సీ సెల్ నెంబర్ తోట రాము మాట్లాడుతూ ఎమ్మెల్యే రవికుమార్ పై ప్రిన్సిపాల్ సౌమ్య ఉపాధ్యాయులను రెచ్చగొట్టి మీడియా సమావేశంలో మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సౌమ్య తప్పులను ఎమ్మెల్యే ప్రశ్నించినందుకు బాధ్యతగల ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదని, ఇలాంటివి మానుకోవాలని హెచ్చరించారు. వీటిపై నివేదిక ఆధారంగా సౌమ్యను క్రమశిక్షణ చర్యలు నిమిత్తం బదిలీ చేశారని తెలిపారు. ఈ విషయంపై జిల్లా అధికారులకు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు రాము తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, సైలాడ అప్పలసూరి, నవిరి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్బవరం లో ఘనంగా శ్రీక్రిష్ణాష్టమి జయంతి వేడుకలు



**సబ్బవరం మేజర్ సూర్య ఆగస్టు 16:** సబ్బవరం పంచాయతీ గోపాల్ నగరం లో గల శ్రీకృష్ణ ఆలయం వద్ద శ్రీ క్రిష్ణాష్టమి జయంతి వేడుకలలో పాల్గొన్న పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొని పూజలు నిర్వహించి అనంతరం ఉట్టి సంబరాన్ని ప్రారంభించారు, కృష్ణాష్టమి సందర్భంగా క్రీడలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు,మధ్యాహ్నం రోమాలు చంద్రశేఖర్ సహకారంతో భారీ అన్న సంబరాధన కార్యక్రమం నిర్వహించారు, గండి బాబ్జి ,బండారు సత్యనారాయణమూర్తి, పి.బి.వి.ఎస్.ఎన్ రాజు,వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ , పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి రవికుమార్ , మండల జనసేన అధ్యక్షుడు కరి కనకరాజు ,బర్ని కన్న సాయి నాదరావు, మిడతడ మహాలక్ష్మి నాయుడు , బలి రెడ్డిఅప్పారావు, కోరాడ శ్రీను, పళ్ళ తాతారావు,బంతికోల పద్మ, కర్రీ నరసింగరావు, మామిడి కొండా జి, జెట్టి ప్రసాదు, తదితల్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ పై రభస రభస



**సారవకోట, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** సారవకోట మండల సమావేశ భవనంలో సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ కూర్మినాయుడు అధ్యక్షతన నిర్వహించగా గుమ్మపాడు సర్పంచ్ బమ్మిడి నాగరాజు కోతడ్డ పనస సర్పంచ్ బాడన కృష్ణారావు చిన్న కిట్టాలపాడు సర్పంచ్ జన్ని సంధ్యారాణి వైస్ ఎంపీపీ గునుపురం రామారావు మాస్టారు ఎరువులు పంపిణీ కొరతపై ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించి ఈ మధ్యకాలంలో యుద్ధాలు జరగడం వలన ఈ కొరత ఏర్పడిందని వివరించారు వ్యవసాయ అధికారి కె సి హెచ్ వెంకట్రావు రసాయనక ఎరువులు అధిక మోతాదులో వాడరాదని ప్రజాప్రతినిధులే గ్రామాల్లో రైతులకు చైతన్య పరిచే దిశగా తోడ్పడాలని సే సేంద్రీయ ఎరువులు వాడకం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగునని లేనిచో అంత విషయమై మనసులు ప్రాణాలకు హాని కలిగే ప్రమాదకరము ప్రస్తుతము జరుగుతుందని ఎమ్మెల్యే సభలో మాట్లాడారు ఒక వారం రోజుల్లో ఎరువులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులకు సంబంధించిన గతంలో చేసిన పనులకు నిధులు మంజూర అయిందని ఏపీవో నారాయణరావు తెలిపారు డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు ఎస్సీ ఎస్టీ కేటగిరీలకు ప్రత్యేక వడ్డీ లేని రుణాలు ఇస్తారని ఏపిఎం శ్రీనివాస్ బాబా తెలియజేశారు ఇరిగేషన్ శాఖ ద్వారా సాగునీరు అందించే 7 పనులు మంజూరయ్యాయని ఇందులో మూడు పనులు పూర్తయిందని ఏ ఈ లోకేష్ తెలిపారు మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు నుండి 28 పనులు మంజూర అయిందని మండల ఇంజనీరింగ్ అధికారి భార్గవి తెలియజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కాలంలో పారిశుద్ధ్యం పై దృష్టి సారించి ప్రతి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయించి ప్రజలు రోగాలు బారిన పడకుండా నివారించాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు కోరారు. సాధారణ సవరణ సభ్య సమావేశం మండల ప్రత్యేక అధికారి లోకనాథం ఎంపీడీవో మోహన్ కుమార్ మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులైన సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

## గౌతు లచ్చన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బగ్గు



**సారవకోట, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** సారవకోట మండల సమావేశ భవనంలో కీర్తిశేషులు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలలు జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం నివాళులర్పించారు సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జయంతి సందర్భంగా ఆయన బ్రిటిష్ పరిపాలనా కాలములో చేసిన పోరాటాలు సంఘటనలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూర్మినాయుడు మండల పరిషత్ ఉపాధ్యక్షులు గునుపురం రామారావు ప్రజాప్రతినిధులైన సర్పంచులు ఎంపీటీసీలు మండల ప్రత్యేక అధికారి లోకనాదం ఎంపీడీవో మోహన్ కుమార్ ఈవోపీఆర్డి ప్రభాకర్ రావు వ్యవసాయ అధికారి కే సి హెచ్ వెంకట్రావు ఏపీవో ఏపీఎం మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## రైతులపై పంటల బీమా భారం మోపిన కూటమి ప్రభుత్వం

### ఉచిత పంటల బీమాకు మంగళం
### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి




**పాతపట్నం, మేజర్ న్యూస్: ఆగస్టు 16:** గత ఐదేళ్లుగా రైతులకు అండగా నిలిచిన వై.ఎస్.ఆర్ ఉచిత పంటల బీమా పథకాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమని వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి తీవ్రంగా ఖండించారు. గతంలో చంద్రబాబు నాయుడు వ్యవసాయం దండగ అని వ్యాఖ్యానించారని, ఇప్పుడు రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాటు రైతులపై పైసా భారం పడకుండా, విజయవంతంగా అమలు చేసిన ఉచిత పంటల బీమా పథకానికి కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి సాయం అందించకపోగా, పంటల బీమా ప్రీమియం భారాన్ని వారిపై మోపారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏ సీజన్‌లో పంట దెబ్బతింటే, అదే సీజన్ ముగిసేలోగా రైతులకు పరిహారం లభించిందని, దానితో వారు ప్రశాంతంగా ఉన్నారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రైతులు ప్రీమియం కడితేనే బీమా వర్తిస్తుందని ప్రభుత్వం తేల్చి చెప్పిందన్నారు. వై.ఎస్.ఆర్ ఉచిత పంటల బీమా పథకం దేశంలోనే అత్యుత్తమమైనదిగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి, 2023లో 'ఇన్నోవేషన్ కేటగిరీ' కింద అవార్డును కూడా ప్రదానం చేసిందని తెలిపారు. ఈ-క్రాప్ నమోదును ప్రామాణికంగా తీసుకుని, రైతు సాగు చేసిన ప్రతి పంటకూ యూనివర్సల్ కవరేజ్ కల్పించడం వల్ల పెట్టుబడుల కోసం రైతులు అప్పుల బాధ నుంచి బయటపడ్డారని అన్నారు. ఈ పథకం స్ఫూర్తితో ఫసల్ బీమాలో కూడా మార్పులు జరిగాయని గుర్తు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రీమియం చెల్లింపు గడువు ముగిసినప్పటికీ, మొత్తం 86 లక్షల ఎకరాలకు గాను కేవలం 14.15 లక్షల ఎకరాలకు మాత్రమే బీమా చేయించుకున్నారని, ఇందులో సొంతంగా డబ్బులు చెల్లించిన రైతులు 10.97 లక్షలు మాత్రమేనని అన్నారు. గత ఖరీఫ్‌తో పోలిస్తే, ఈసారి 71.85 లక్షల ఎకరాలు బీమా పరిధిలోకి రాలేకపోయాయని, దీనికి కారణం ప్రీమియం చెల్లించలేకపోవడమేనని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాటు రైతులకు అన్ని విధాలా అండగా నిలబడిందని, ఈ-క్రాప్ ద్వారా నమోదు చేసిన ప్రతి పంటకూ యూనివర్సల్ కవరేజ్ కల్పించిందని అన్నారు. అయితే ప్రస్తుత టీడీపీ కూటమి పాలనలో రైతులకు భద్రత, భరోసా కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వీరవిల్లిఅగ్రహారం పి ఎస్ ఎస్ అధ్యక్షులుగా తలారి రమేష్ ప్రమాణ స్వీకారం



**వి.మాడుగుల, ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** మాడుగుల మండలం వీరవిల్లి అగ్రహారం పి ఎస్ ఎస్ అధ్యక్షులుగా తలారి రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాడుగుల మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు టిడిపి సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు పెద్దేరు జలాశయం రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు కింతలి కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఉండూరు దేముడు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు టిడిపి ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ జనసేన మండల పార్టీ అధ్యక్షులు కె శివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు వీరవిల్లి అగ్రహారం టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పాచిలి నాగేశ్వరరావు జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తికి జనసేన బిజెపి కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి బాటలో నడిపిస్తానని సొసైటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పెద్దల సహాయ సహకారాలతో సొసైటీ అభివృద్ధి బాటలో నడిపిస్తానని అన్నారు

## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**కశింకోట,ఆగస్టు 16, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కసింకోట కోనేరు గట్టున గల శ్రీ యశోదకృష్ణ ఆలయంలో శనివారం శ్రీ యశోద కృష్ణ యాదవ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరిణికాన బాబురావు, భరణికాన నరసింహమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, మాజీ ఎంపీపీ పంచదార లక్ష్మి, మాజీ డిసిసిబి డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, సీఐ గొలగాని అప్పారావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరక సోమునాయుడు తదితరులు పాల్గొని శ్రీకృష్ణుని దర్శించుకున్నారు.ఇంకా ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు, యాదవులు శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక అలంకరణ,పూజలు మంత్రోచ్ఛారణతో తెలిపారు. అనంతరం భారీ ఎత్తున 6వేల మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికాన బాబురావు చేతుల మీదుగా ప్రారంభించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం పూజా కార్యక్రమాలు అనంతరం కోలాటాలు,తోడపెద్దు సేవలు, భజనలు వంటి పలు సంస్కృతిక కార్యక్రమాల నడుమ కశింకోట పుర వీధుల్లో ఉట్లు కొట్టుచూ ఉట్ల సంబరం నిర్వహించారు. అనంతరం స్వామివారిని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ యశోద యాదవ సంక్షేమ సంఘం ప్రతినిధులు వై. ఎ రాజు, పంచదార్ల సూరిబాబు,మొల్లి అప్పారావు, పల్లా రమణ, దాకారపు శ్రీనివాసరావు, ఒ మ్మి సత్యనారాయణ, పంచదార్ల శ్రీనివాసరావు,పుర్రె గోపి, పల్లా ముసిలి అప్పారావు, జిల్లా యాదవ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు నంబారు సత్యారావు,పల్లా రాకేష్, పంచదారల రమణ,బిజెపి నాయకులు శిష్టి అప్పారావు ఆలయ అర్చకులు రాయవరపు నాగేశ్వరరావు, రాయవరపు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణకు ఉత్తమ అవార్డు



**నర్సీపట్నం ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** నర్సీపట్నం ఆర్డిఓ గా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అధికారులు నాయకులు ప్రజలు అభిమానాలు పొందిన వివి రమణ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణకు ప్రశంశలు దక్కాయి. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అనకాపల్లిలో శుక్రవారం. ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ హెరీంమంత్రి వంగలపూడి అనిత ఈ సందర్భంగా. వివి రమణకు ప్రశంశాపత్రం బహుకరించారు నర్సీపట్నం ఎమ్మార్వో రామారావును ఉత్తమ అధికారిగా ఎమ్మార్వో సేవలను ప్రభుత్వం గుర్తించి అవార్డు అందజేశారు .కార్యక్రమంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ , జాయింట్ కలెక్టర్ జాహ్నవి, జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా. జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. రమణకు అవార్డు దక్కడంతో ఆయన సన్నిహి తులు, సహచర అధికారులు, సిబ్బంది నాయకులు అభినందనలు తెలిపారు..

## వేములపూడి బీసీ హాస్టల్ లో నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం



**నర్సీపట్నం, 16 ఆగస్టు మేజర్ న్యూస్:** మాదకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ఎస్సై రాజారావు, సిబ్బంది తో కలిసి, నర్సీపట్నం మండలంలోని వేములపూడి గ్రామం బీసీ హాస్టల్ లో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి నుండి దూరంగా ఉండే ప్రాముఖ్యత, అలాగే ఆరోగ్యకరమైన, మాదకద్రవ్యాల రహిత జీవితాన్ని గడపడం పై అవగాహన కల్పించారు. అధికారులు విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలు చట్టపరమైన పరిణామాలు మరియు సురక్షిత సమాజ నిర్మాణంలో యువత పాత్రపై పోలీసులు వివరించారు. విద్యార్థులంతా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, తమ సహచరులు మరియు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించేలా ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు, ఉత్సాహంగా స్పందించారు. నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ గ ఆధ్వర్యం లో పోలీసులు, భవిష్యత్తు తరాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగించనున్నట్లు పునరుద్ఘాటించారు. అంతేకాక, సే నో టు డ్రగ్స్ అనే నినాదాన్ని విద్యార్థులందరూ ముక్తకంఠంతో ఉత్సాహంగా నినదించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాసరావు



**పరవాడ ,ఆగస్టు 16, మేజర్ న్యూస్:** మండలంలో గల నాయుడుపాలెం పంచాయతీ గొల్లపేట గ్రామంలో ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాసరావులు. ఆలయంలో జరిగిన స్వామివారి పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని, ముందుగా ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు . ఆ శ్రీకృష్ణ భగవానుడు ప్రతి కుటుంబాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్ష్మి సీతారామయ్య , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, జిల్లా వైసిపిప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, వై.సి.పి నాయకులు పైల అప్పల నాయుడు, పెందుర్తి నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, 11 వార్డు మెంబర్ సారిపల్లి సోము నాయుడు, సారిపల్లి నేస్తాలు, ముత్యాల నాయుడు మాస్టారు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సెంచూరియన్ నానో చిప్ ల తయారీ

## - ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్. రావు

**నెల్లిమర్ల, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది భారత్ తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో సెమి కండక్టర్ తొలి చిప్ ను తయారు చేయనుండగా, సెంచూరియన్ విద్యార్థులు కూడా ఈ ఏడాది తొలిసారిగా చిప్ ను తయారు చేయనున్నారని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు వెల్లడించారు. శనివారం ఆయన విశ్వవిద్యాలయంలో స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది నాటికి సెంచూరియన్ విద్యార్థులు ఏడు రకాల చిప్ లను తయారు చేయడానికి కృషి చేస్తొన్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్-2047 లక్ష్యంగా దేశంలో పేదరిక నిర్మూలన, ఆహార కొరత నివారణ, మనిషి సగటు ఆయుర్దాయం పెంపు, సాంకేతిక పరిజ్ఞానంలో స్వయం సమృద్ధి వంటి లక్ష్యాలతో ప్రధాని ముందుకెళ్తున్నారన్నారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో ప్రతి ఇంటి నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలని ఆకాంక్షిస్తొన్నారన్నారు. ఇదిలాఉండగా రాష్ట్రంలో రూ.500 కోట్లతో సెమి కండక్టర్ ప్లాంట్ తయారీకి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం హర్షించదగ్గ



పరిణామమన్నారు. తాను ఇటీవల అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్ కో లో సెమి కండక్టర్ల తయారీ, పరిశోధన వంటి అంశాలపై జరిగిన డిజైన్ ఆటోమేషన్ కాన్ఫరెన్స్ లో సెంచూరియన్ విశ్వవిద్యాలయం తరపున తాను పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థులు అన్ని విధాలుగా ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డి.ఎన్.రావు సతీమణి పద్మ, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై పాపారావు సేవలు అభినందనీయం

**భోగాపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో తనకంటూ ఒక మంచి గుర్తింపు తెచ్చుకోవాలనే ఆలోచన ప్రతి ఒక్కరికి ఉంటుంది. పని పట్ల అంకితభావం, నిబద్ధత, ఖచ్చితత్వం ఎవరికైతే ఉంటుందో అలాంటి వారిని సమాజం ఎప్పుడూ గుర్తించుకునే ఉంటుంది.



భోగాపురం పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న వి.పాపారావు కి దక్కిన గౌరవం ప్రశంసనీయం. మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకోవడంపై పోలీసు వర్గాలు సైతం ఆయనను అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డు రావడంపై సీఐ దుర్గాప్రసాద్ తో సిబ్బంది ఎస్సై పాపారావును అభినందించారు.

## స్వర్గీయ వాసిరెడ్డి కృష్ణ మూర్తి నాయుడు 103వ జయంతి

### : నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే శంభంగి

**బొబ్బిలి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ, హోమ్ శాఖ, నీటిపారుదల శాఖా మంత్రిగా విశేష సేవలు అందించి అనేక సాగు నీరు ప్రాజెక్ట్ నిర్మించిన అపర భగీరదులు ఎంతో మందికి ఉపాధి, ఉద్యోగాలు కాలించిన మహానుభావుడు కొప్పుల వెలమ ఆత్మబంధు, మన జాతిరత్నం కీర్తిశేషులు శ్రీ వాసిరెడ్డి కృష్ణ మూర్తి నాయుడు103 వ జయంతి బొబ్బిలి లో ఘనంగా నిర్వహించారు. ఈ




సందర్భంగా బొబ్బిలి కొప్పులవెలమ సేవాసంఘం ఆధ్వర్యంలో వారి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు నివాళు లు శనివారం అర్పించారు. అనంతరం శంభంగి వెంకట చినఅప్పల నాయుడు పేదలకు దుప్పట్లు మరియు అన్నదానం చేశారు.అంధ్యక్షులు కే సి హెచ్ అప్పల స్వామి కార్యదర్శి గుట్టాపూ కృష్ణ మూర్తి, చైర్మన్. కర్రి సత్యనారాయణ, మరడ అప్పారావు, బలగ సాయిక్రిష్ణ, వాలేటి తావిటినాయుడు, ఎం .లక్ష్మయ్య, కోశాధికారి రెడ్డి కృష్ణ మూర్తి.బి. తిరుపతిరావు, బదే ఆదినారాయణ, వెంకటనాయుడు, సింహాచలం, మనోహర్ పోల సత్యం నాయుడు. దకేటి దామోద రావు, సుధాకర్ మరియు అనేక మంది పెద్దలు హాజరై ఘనముగా నివాళులు అర్పించారు.

## విసినిగిరి ఉత్తమ సేవలకు గుర్తింపు.!

**మెరకముడిదాం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మెరకముడిదాం ఏపీ ఈపీడీసీఎల్ లో గర్భాం కార్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న విజినిగిరి దాలి నాయుడు సేవలకు గుర్తించి ఆగస్టు15 సందర్భంగా విసినిగిరి. దాలి నాయుడు కు ఏపీ ఈపీడీసీఎల్ ఎస్.ఇ. లక్ష్మణరావు, డి. ఇ.



త్రినాధ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆఫీసు పని వేళల్లో కార్యాలయ పనిలో నిమగ్నమై, వృత్తే దైవంగా భావిస్తున్న నాయుడు సేవలు అందరికీ ఆదర్శనీయమని వారు దాలి నాయుడు సేవలను కొనియాడారు..ఈ సందర్భంగా దాలి నాయుడు కు విద్యుత్ శాఖ ఎ. ఇ. దివాకర్, లైన్ మేన్ వెంకట నాయుడు మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అంగనవాడి కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు



**తెర్లాం, ఆగస్ట్ 16, మేజర్‌న్యూస్:** స్థానిక అంగన్వాడి కేంద్రం -5 లో కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త వై. శ్రీదేవి పిల్లలచేత శ్రీకృష్ణ గోపిక రాధ పలు రకాల వేషధారణ చేసి కృష్ణుడి మీద నృ త్య గీతాలు జరిపించారు. అలాగే శ్రీకృష్ణుని జన్మ చరిత్రను పిల్లలకు వివరించి భక్తి భావం పెరిగేలా తగు రీతిలో పిల్లలకు ఆటపాటలతో అలరించారు. అదేవిధంగా శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆ చిత్రపటానికి పూలమాలల అలంకరించి పరిపూర్ణమైన పూజ ఆచరించి పిల్లలకు కమ్మనైన మధుర గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో ఆమెతోపాటు ఆయా బి లక్ష్మి ప్రీ స్కూల్ పిల్లలు కలలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థపై మమకారం.. వారి సహకారం

### ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు




**భోగాపురం, ఆగస్టు 16: మేజర్‌న్యూస్:** భోగాపురం ప్రభుత్వ పాఠశాలలో ఒకప్పటి పూర్వ విద్యార్థులంతా కలిసి విద్యావ్యవస్థను ప్రోత్సహించాలనే తపన వారిలో కలిగింది. అదే తడువుగా గత నాలుగేళ్ల నుంచి మండలంలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు నగదు బహుమతులు అందించడం జరుగుతుంది. భోగాపురం హైస్కూల్, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలో ప్రతి పాఠశాల నుంచి ముగ్గురిని ఎంపిక చేసి ప్రథమ రూ. 3వేలు, ద్వితీయ రూ. 2,500, తృతీయ రూ. 1500 నగదును అందిస్తూ విద్యావ్యవస్థపై మమకారాన్ని చాటుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా ఇటు దేశభక్తితో పాటు విద్యార్థులకు అవసరమైన మనోధైర్యాన్ని ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో శిరుగుడి. వాసు, జక్కువ.మహేష్, బి.ఎన్.గాంధీ, నరెడ్ల. ప్రసాద్, గరే.రమణ, తిరుమరెడ్డి.చిన్నారావు పాల్గొన్నారు.

## ఎస్. బూర్జ వలస గీతా మందిరంలో కృష్ణాష్టమి పూజలు



**తెర్లాం, ఆగస్ట్ 16, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎన్ బూర్జవలస గ్రామంలో నిర్మితమైన గీతా మందిరంలో శ్రీకృష్ణ విగ్రహాలకు ఘనంగా పూజల నిర్వహించారు. శనివారం గీతా మందిర ఆశ్రమ ధర్మకర్త తారకానంద స్వామి ఆధ్వర్యంలో పలు గ్రామాల శ్రీకృష్ణ భక్తజన సమూహం విచ్చేసి శ్రీకృష్ణుని విగ్రహాలకు పూలమాలవేసి ఘనమైన పూజలు ఆచరించి స్వామివారికి చందనంతో అలంకరించారు. ఈ సందర్భంగా తారకానంద స్వామి శ్రీకృష్ణ జన్మ చరిత్రనును పద్య రూపంలో ఆలపించి భక్తజనులను ఆకట్టుకున్నారు. ప్రతి ఏడాది జరుపుకున్న కృష్ణాష్టమి పూజలకు పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడం విశేషం. అలాగే స్వామివారి విగ్రహా న్ని ఊరేగింపు చేసి వీధి వీధినా శ్రీకృష్ణ జన్మ రహస్యంపై పలు హరినామ సంకీర్తనలు గీతారాధన చేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ప్రవచకులు పలు గ్రామాల యాదవ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**బాడంగి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా జరిగాయి.పలువురు చిన్నారులు బాలకృష్ణ వేషధారణలో దర్శనమిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.గ్రామాల్లో యువత ఉత్సాహంగా ఉట్టి పగులకొట్టే ఆటల్లో పాల్గొని సందడి చేశారు. భజనలు, కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత భక్తిరసాన్ని జోడించాయి. మండల కేంద్రంలో గల శ్రీకృష్ణుడు ఆలయంలో శ్రీకృష్ణుడు ప్రతిమకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహించారు సృష్టి అంతటికీ ఏకైక దేవాది దేవుడు శ్రీ కృష్ణుడు అని వారు అన్నారు.. శ్రీ కృష్ణ పరమాత్మ చెప్పిన భగవద్గీత జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరణ జ్ఞానంగా చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మత్స అప్పారావు మాస్టారు, మత్స లక్షణ, బాడంగి గ్రామ చల్ల వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేసూరిగెడ్డ వరద ఉధృతికి నీటి ముంపులో వరినాట్లు

- రావుపల్లిలో నీటిముంపులో దాదాపు 400 ఎకరాలు
- రైతులను ఆదుకోవాలి... గ్రామ పంచాయతీ సర్పంచ్ మహేష్
- వరినాట్లు ఎందుకు పనికి రావంటున్న కర్షకులు....



**గరుగుబిల్లి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని దేసూరిగెడ్డ వరద ఉధృతికి నీటి ముంపులో వరి నాట్లు మునిగిపోయాయి.దేసూరి గెడ్డ వరద ఉధృతికి గడిచిన కొద్ది రోజుల క్రితం వరి ఉభాలు చేపట్టిన పంట పొలాలు నీటి ముంపునకు గురైనప్పటికీ వ్యవసాయ శాఖ అధి కారులు జాడలేదని పలువురు రైతులు అంటున్నారు.వరి నాట్లు నీటి ముంపులో ఉండడంతో ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు తగు సూచ నలు, సలహాలను అందజేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ముంపులో ఉన్న వరి నాట్లును పరిశీలించేందుకు రాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా మరి కొంత మంది రైతులు వేసిన వరి ఎదలు నీటి ముంపులోనే ఉండడంతో ఎందుకు పనికి రాకుండా పోతాయని అన్న దాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు.రావుపల్లి గ్రామంలో దేసూరిగెడ్డ వరద ఉధృతికి దాదాపు 400 ఎక రాల మేర వరి ఎదలతో పాటు ఇటీ వల ఉభాలు చేపట్టిన పంట పొలా లు నీటిముంపులో ఉండడంతో ఎందుకు పనికిరాకుండా కుళ్ళి పోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పలు గ్రామాల్లో శుక్ర వారం కురిసిన భారీ వర్షంకు ఎగువ నుంచి నీరు అధికంగా రావడంతో దేసూరిగెడ్డ పొంగి ప్రవహిస్తూ ఉండ డంతో పంట పొలాలు నీటి ముంపు నకు గురయ్యాయి.ప్రస్తుతం వరి పంటలు నీటిముంపులో ఉండ డంతో ఏంచేయాలో అర్థం కావడం లేదని, నీటి ముంపులో ఉన్న వరి పంటలు పాడైతే మరల కొత్తగా వేసేందుకు వరి విత్తనాలు లేవని పేర్కొంటున్నారు.దీ%శీ%తో ఏం చేయా లో తెలియని పరిస్థితిలో ఉన్నా మని పలువురు రైతులు అంటు న్నారు. నీటి ముంపులో రెండు మూడు రోజులు ఉంటే వరిఉభాలు ఎందుకు మరి పనికి రావని పేర్కొం టున్నారు.ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు పట్టించుకుని నీటిముంపులో ఉన్న వరి పంటలను పరిశీలించి ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నా రు. ఇదిలా ఉండగా దేసూరి గెడ్డ అభివృద్ధి పనులు చేపట్టాలని పలు మార్లు అధికారులకు తెలియ జేసిన ప్పటికీ పట్టించు కోకపోవడంతో నీటి ఉధృతి సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామపంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) తెలిపారు.గెడ్డకు ఇరువైపులా తుప్పలు ,డొంకలు ఎక్కువగా ఉన్న కారణంగా నీరు ప్రవహించేందుకు ఇబ్బందులు ఎదురవుతుండడంతో పంట పొలా ల్లో నీరు నిల్వ ఉంటుందని సర్పంచ్ మహేష్ పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించు కుని దేసూరిగెడ్డ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

## ఉపాధిహామీలో పారదర్శకతకై సామాజిక తనిఖీలు

### ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపు నాయుడు వెల్లడి



**గరుగుబిల్లి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పారదర్శకతకై సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం నిర్ణయ యాప్ ద్వారా గ్రామ సభలను నిర్వహించడం జరుగుతోందని సామాజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపునాయుడు అన్నారు.మండల పరిధిలోని రావుపల్లి, గరుగుబిల్లి,గ్రామ పంచాయతీల్లో శనివారం ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు పూర్తి చేసిన నేపథ్యంలో గ్రామ సభల ను నిర్వహించారు.ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపునాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయ తీల్లో వ్యయం చేసిన నిధులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వ హించడం జరిగిందని పేర్కొ న్నారు.సామాజిక తనిఖీ బృందం సభ్యులు ముందుగా గ్రామాల్లో చేపట్టిన పనులను తనిఖీ చేయడం జరిగిం దన్నారు.తనిఖీలు పూర్త యిన అనంతరం గ్రామ స్థాయిలో గ్రామ సభను నిర్వహించామన్నారు. గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పూర్త యిన అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమం జరుగు తుందన్నారు.ఈసమావేశంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారుల సేవలకు అవార్డులు, ప్రశంసా పత్రాలు

### స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా ప్రధానం.

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండల ప్రజలకు, సామాన్యులకు అందుబాటులో ఉంటు రెవెన్యూ సేవలందిస్తున్న మండల ఇన్చార్జి తాసిల్దార్ నిమ్మక శేఖరం తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. శివరామకృష్ణ,వీఆర్వో పి. గౌరమ్మ, ఆఫీసు సబర్డినేటు దిలీప్ కుమార్ లకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రశంసా పత్రం తో సత్కరించారు. శు క్రవారం పార్వతీ పురంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డులు ప్రధానం చేయడం హర్షించదగ్గ విషయం.ఈ సందర్భంగా తాసిల్దార్ శేఖరం మాట్లాడుతూ.. ఈ అవార్డు మాకు మరింత బాధ్యత పెంచిందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు.ఈ అవార్డు అందుకోవడంతో పట్టణ వాసులు, వైద్యులు, ప్రముఖులు, పలువురు అభినందనలు తెలిపారు.



# ఏ ఎస్ ఐ శేఖర్‌కు 'ఇండియన్ ప్రెసిడెన్సీ మెడల్'

### ఉత్తరాంధ్ర జిల్లాల్లో పురస్కారం అందుకోనున్న ఒకే ఒక్కడు

### అభినందించిన రెవెన్యూ మంత్రి అనగాని, కలెక్టర్, సీపీ



**విశాఖపట్నం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** విశాఖ సిటీ పోలీస్ శాఖ పరిధిలోని సిటీ సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్)లో ఏఎస్ఐగా పని చేస్తున్న పెదిరెడ్డి చంద్రశేఖర్‌ను 'ఇండియన్ ప్రెసిడెన్సీ మెడల్-2025' (ఐపీఎం) వరించింది. ఏపీ వ్యాప్తంగా 20మంది పోలీస్ అధికారులు ఈ మెడల్స్ ప్రకటించగా ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలో ఏకైక ఏఎస్ఐ చంద్రశేఖర్ ఒక్కరేనని అధికారులు చెబుతున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చే పోలీస్ సిబ్బందికి అందజేసే ఐపీఎం శేఖర్‌కు రావడంతో అధికారులు, సహచర సిబ్బంది ఆయన్ను అభినందనలతో ముంచెత్తుతున్నారు. 1984లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా చేరిన శేఖర్ ట్రాఫిక్, క్రైం, శాంతిభద్రతల విభాగాల్లో పని చేసి అందరితోనూ మన్ననలు అందుకున్నారు. పలు కీలక కేసుల్ని ఛేదించి అధికారుల ప్రశంసలందుకున్నారు.



ఇదిలా ఉంటే శేఖర్‌కు ఐపీఎం ప్రకటిం చడంతో పంద్రాగస్టు సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో భాగంగా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ హరీంధర ప్రసాద్, పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ తదితరులు వేదికపై ఘనంగా సత్కరించి, అభినందించారు. తనకు ఈ మెడల్ రావడం వెనుక సీపీ బగ్చీతో పాటు సీసీఎస్, ఇతర అధికారుల సహకారం మరువలేనని ఈ సందర్భంగా శేఖర్ తెలిపారు.

**అవార్డులు..రివార్డులు..**

ఐపీఎం అందుకోనున్న శేఖర్‌కు గతంలోనూ పలు అవార్డులూ, రివార్డులు వరించాయి. డీజీపీ సేవా పతకంతో పాటు ఉత్కృష్ట పతకం, కమెండేషన్ డిస్క్ (జీపీపీ), సీపీ అప్రిషియేషన్ పతకాలు 18తో పాటు నగదు, జీఎస్‌సీకి సంబంధించి 220కి పైగానే అందుకున్నారు. 42ఏళ్ల పాటు పోలీస్ శాఖలో పని చేస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయికి చేరుకున్న శేఖర్ ఇప్పటి వరకు 229 రివార్డులందుకున్నారు.

## పూసపాటి రేగలో ఉచిత కంటి వైద్య శిబిరం




**పూసపాటి రేగ, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పూసపాటి రేగలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. నేత్ర వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ సీతారాం పంచాయతీ కార్యాలయం వద్ద లాంచనంగా ప్రారంభించారు. విజయనగరం కు చెందిన స్వామి నేత్ర ఆస్పత్రికి చెందిన ప్రత్యేక కంటి నిపుణులు ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహించారు. పూసపాటిరేగ తోపాటు పరిసర గ్రామాలకు చెందిన పలువురు కంటి వైద్య శిబిరానికి చేరుకొని పరీక్షలను చేయించుకున్నారు. పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులతో పాటు కళ్లద్దాలు కూడా సిఫార్సు చేశారు. శిబిరంలో పదిమందికి నేత్ర చికిత్సలు అవసరమని గుర్తించి వారిని శస్త్ర చికిత్సలు చేయించుకునేందుకు విజయనగరం ఆసుపత్రికి తరలిస్తున్నట్లు కంటి ఆరోగ్య సిబ్బంది తెలిపారు.

## గ్రామ పెద్దల సమక్షంలో సత్కారం



**పూసపాటిరేగ, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మారుమూల గ్రామాల్లో ఉండి వివిధ రంగాల్లో రాణించిన ఇద్దరు ప్రతిభను గుర్తిస్తూ ఆ గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు వారికి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సత్కరించారు. మండలంలోని లంకలపల్లి పాలెం గ్రామానికి చెందిన ఇనపకుర్తి చిన్న సత్యనారాయణ తో పాటు వైద్య వృత్తిలో స్థిరపడిన నాగేంద్ర సేవలను గుర్తిస్తూ సర్పంచ్ రైతు వెంకట రత్నం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మారుమూల గ్రామంలో ఉండి కష్టపడి ఒక స్థాయికి వెళ్లడమే కాకుండా పలువురు విద్యార్థులను జాతీయ స్థాయి వరకు తీసుకువెళ్లిన చిన్న సత్యనారాయణ సేవలో అమోఘమని ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరత్నం ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా నాగేంద్ర కూడా వైద్య వృత్తిలో ప్రతిపాపరిచి ఉత్తమ సేవలు అందించడం అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాయితో పాటు గ్రామ పెద్దలు కూడా పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**రామభద్రపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో పాత రేగ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు శనివారం ఉదయం 6 గంటల నుండి జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మ అభిషేకాలు మరియు స్వామివారికి వెన్నతో పూజలు ఘనంగా నిర్వహించారు పురోహితుడు రామ్ జోగారావు ఆధ్వర్యంలో యాదవ కులస్తులందరితో పూజలు నిర్వహించారు మధ్యాహ్నం మూడు గంటల స్వామివారు అమ్మవారును పల్లకిలో ఊరేగించారు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## స్త్రీ శక్తి పథకము అమలుపై హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

### నేటి నుంచి రాష్ట్రములో ఎక్కడ నుంచి ఎక్కడికి అయినా ఉచిత ప్రయాణం




**లక్కవరపుకోట, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంఎన్ని కల సందర్భంగా ఇచ్చిన హామీలలో సూపర్ శిక్స్ హామీ లకు ఎంతో ప్రాధాన్యత వుంది వీటిని ఒక్కొక్కటి సంవత్సర కాలం లో అమలు చేస్తూ నేటికీ స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు కి ఆగష్టు 15 నుంచి ఆదేశాలు ముఖ్య మంత్రి ఇవ్వడం తో ఇచ్చిన హామీలు అన్ని అమలులో కి వచ్చి ఇచ్చిన మాట నిలబెట్టు కున్నట్లే అని టీడీపీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఉచిత బస్సు హామీ అమలులో కి వచ్చి నందుకు మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు కూటమి ప్రభుత్వం కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ రోజు నుంచి రాష్ట్రము లోని ఏ ప్రాంతం కి అయినా ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన వారు పల్లె వెలుగు ఎక్స్ ప్రెస్ సిటీ బస్ లలో ఆల్ట్రా పల్లె వెలుగు మెట్రో ఎక్స్ప్రెస్ లలో తమ గుర్తుంపు కార్డు లు అయినా ఆధార్ కార్డు ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డు లు ఏవైనా చూపించి జీరో కాస్ట్ టికెట్ బస్ లో అడిగి తీసుకొని ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అని ప్రభుత్వం తమ ఆదేశాలలో తెలిపారు ఈ పథకం అమలు ద్వారా ప్రభుత్వం పై 1942 కోట్లు భారం పడుతుంది అని ప్రభుత్వం తెలిపింది అయినా ఇచ్చిన హామీ ప్రకారం పేద మధ్య తరగతి మహిళల కోసం ఈ పథకం పెట్టమని ప్రభుత్వం చెబుతుంది.

## అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు : కిమిడి



**చీపురుపల్లి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ లంతా గ్రామాల్లోనే ఉంటారని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండలాలకు చెందిన పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బందితో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు పనులకు సంబంధించి విత్ హెూల్డ్‌లో ఉన్న నిధులు తక్షణమే చెల్లించేలా బిల్లులు సిద్ధం చెయ్యాలని వెంకటరావు సూచించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెండింగ్ ఉన్న బిల్లులు చెల్లింపు పై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19లో విత్ హెల్డ్ లో ఉన్న బిల్లులన్నీ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఐదు వందల పనులకు గాను రూ.91 లక్షలు వరకు చెల్లించడం జరుగుతుందని అధికారులు ఎమ్మెల్యే కి వివరించారు.

గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, మురికి కాలువ నిర్మాణాలు, అంగన్వాడి భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి శరవేగంగా చేపట్టేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, వెన్నె సన్యాసినాయుడు, సన్యాసినాయుడు, పైలా బలరాం, ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు, ఎంపీడీఓ లు సురేష్, గొర్లె భాస్కరరావు, ఉపాధి హామీ ఏపీవో లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, నాలుగు మండలాల ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ ప్రమాణ స్వీకారానికి హాజరు అవ్వం.!

### కుళ్ళు రాజకీయాలుకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.!

**మెరకముడిదాం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** చినబంటుపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పిఏసిఎస్ ప్రమాణ స్వీకారానికి చెల్లాపురం గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నుండి ఎవరూ హాజరు కాబోరని చెల్లాపురం సర్పంచ్ ప్రతినిధి రెడ్డి.వరం తెలియజేశారు. దీంతో తనే బల మెంతో తేల్చుకుంటానని సవాల్ విసిరారు. విలువలు లేని రాజకీయాలు చేసే కన్నా ఇంట్లో కూర్చోవడమే మేలని అన్నారు. కుళ్ళు , కుతంత్రాలు, కపట నాటకాలతో చేస్తున్న రాజకీయాలు ఎన్నాళ్ళు సాగవని అన్నారు. కూర్చున్న కొమ్మని నరుక్కుంటున్న మండల టిడిపి కి అంత కన్నా! ఘోర పరాభవం జరిగే రోజు దగ్గరలోనే స్థానిక సంస్థల ఎన్నికలతోనే తెలిపోతుందని అన్నారు. అంత వరకూ ఆగమని సలహా ఇచ్చారు. చినబంటుపల్లిలో జరగబోయే పిఏసిఎస్ ప్రమాణ స్వీకారానికి చెల్లాపురం తెలుగుదేశం పార్టీకి చెందిన వారిని మాత్రమే గ్రామానికి 5 కుటుంబాల వారిని తీసుకు వెళ్ళగలిగినా తాను శాశ్వతంగా రాజకీయాలకు స్వస్తి పలుకుతానని అన్నారు . ఇతర పార్టీలు వారిని తీసుకువెళ్లి, వీరే చెల్లాపురం తెలుగుదేశం పార్టీకి చెందిన వారని మండల టిడిపి నాయకులు చెప్పుకుంటే అది వారి వివేకమే అవుతుంది కానీ, వారు బలం కాదన్నారు. చెల్లాపురం పంచాయితీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వ్యక్తి గతంగా తనతోనే ఉంటారు తప్పు పార్టీ బేస్ మీద ఉండరని నమ్ముతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. దెబ్బ తగిలి నప్పుడు నొప్పి పుట్టనట్లే, ఎదుటి వాడి దెబ్బ ఇప్పుడు కనబడదని, తగిన సమయంలో ఆ నొప్పి కనిపించి అబ్బా! అన్న రోజు కుళ్ళు రాజకీయాలు చేస్తున్న టిడిపి నాయకులు కు దగ్గరలో నే వస్తుందన్నారు. తనకు రాజకీయం లో ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా వెనక్కు తగ్గేది లేదని తెలియచేశారు. ఇప్పుడు పార్టీలో ఉన్నా, ప్రతిపక్షం లో ఉన్నట్లే ఉందని, తాను స్వయం కృషితో ఎదిగానని, రాబోయే స్థానిక ఎన్నికల లో సర్పంచ్ గా, ఎంపీటీసీ గా, జెడ్పీటీసీ గా మూడింటికి ఇండిపెండెంట్ గా పోటీ చేసి నన్ను ఇంత క్షోభకు గురిచేస్తున్న వారికి తగిన గుణ పాఠం చెబుతానని ఆవేదన వ్యక్తం చేశారు.

# తాజంగిలో అంబరాన్నంటిన శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు

**- ఆలయంలో ప్రత్యేక పూజలు**
**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన**
**- గిరిజన సంప్రదాయ నృత్యాలు**

**చింతపల్లి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండలంలోని తాజంగి పంచాయతీ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు అంబరాన్ని అంటాయి.తాజం గి గ్రామంలోని రాధాకృష్ణుల మందిరం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పుర స్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్న సంతర్పణ వంటి కార్య క్రమాలు నిర్వ హించారు. స్థానిక సర్పంచ్ వంతల మహేశ్వరి, వార్డు సభ్యుడు కిల్లో సదాశివ, వైకాపా నాయకులు కోరాబు అంగద రావు, వంతల బాబురావు తదితరులతో పాటు గ్రామ పెద్దలు, అశేష భక్త జనం తరలివచ్చి రాధాకృష్ణుల ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అధికంగా తరలివచ్చిన భక్తజన సందోహాన్ని నియంత్రించేం దుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం, గిరిజన సాంప్ర దాయ దింసా నృత్యాలు చూప రులను ఆకట్టుకున్నా యి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించడం తమ పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం అన్నారు. ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుందన్నారు. వయసు తో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. భారతీయ ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలో రాధాకృష్ణుల వేష ధారణలతో పాటు వివిధ వేష ధారణలు



ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ పర్వ దినాన్ని పురస్కరించుకొని గోపికల నడుమ ఉట్టి కొట్టే కార్యక్రమం ఆద్యంతం భక్తులు, చూపరులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సహా వందలాదిగా తరలి వచ్చిన భక్తులు గిరిజన సంప్రదాయ నృత్యాలతో అలరించారు..

## గొర్రె పందాలపై పోలీసులు దాడులు

**ఎస్ ఐ పట్నాన రమేష్ నాయుడు**



**గరుగుబిల్లి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ సమీపంలో గొర్రె పందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమా చారం మేరకు శనివారం స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈమేరకు ఉల్లిభద్ర గ్రామ సమీపంలో గొర్రె పందాలు నిర్వహిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది మెరుపు దాడులు నిర్వహించి రెండు పొట్టేళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా గొర్రె పందాలు నిర్వ హిస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు 1680 రూపా యలు నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగిందని వెల్లడించారు. కేసు నమోదు చేయ డం జరిగిందని ఎస్ ఐ రమేష్ నాయుడు తెలిపారు.గొర్రె పందాలు కోడిపందాలు నిర్వ హించడం చట్ట రీత్యా నేరమని ఈమేరకు గొర్రె పందాలు మరియు కోడిపందాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై రమేష్ నాయుడు ప్రజలను కోరారు.ఈదాడుల్లో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పనకు డిమాండ్



**అరకులోయ, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్సులన్నింటిలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు వి.వి.జయ డిమాండ్ చేశారు. స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా సర్వీసెస్ చేపడుతున్న అన్ని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు.కూటమి ప్రభుత్వం పొంతనలేని ప్రకటనలు చేసి మహిళలకు అయోమయమైన పరిస్థితుల్లో పడవేయవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ బస్సుల్లో కొన్నింటిలో మాత్రమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన కూటమి ప్రభుత్వం మరికొన్ని బస్సుల్లో మహిళలకు ఆ సౌకర్యం కల్పించకపోవడంలో ఆంతర్యమేమిటో అంతు పట్టడం లేదని ఆమె వాపోయారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పై స్పష్టమైన ప్రకటనలు చేసి మహిళలకు గందరగోళ పరిస్థితుల నుంచి విజ్ఞప్తి కలిగించాలని ఆమె కోరారు. జనాభా అవసరాలకు తగ్గట్టుగా ఈ ప్రాంతంలో బస్సు సర్వీసులు చేపట్టాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.సామాన్యులకు అందుబాటులో ఉండే పల్లె వెలుగు ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచేందుకు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కొరవడి అనేక గ్రామాల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ మేరకు రహదారి సౌకర్యాలు ఉన్న గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఏపీ ఆర్టీసీకి గణనీయమైన ఆదాయం తెచ్చిపెట్టే రహదారులు ఉన్న గ్రామాలు ఉన్నాయని, అటువంటి గ్రామాల్లో బస్సులు నడుపుతారన్న ఆశతో గిరిజనులు ఎదురుచూస్తున్నారని వి.వి. జయ తెలిపారు.విలేకరుల సమావేశంలో ఐద్వా సభ్యులు కె.శశికళ,కుమారి, సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం జిల్లాలో ఉత్తమ మండల విద్యాశాఖాధికారి బి.చంద్రశేఖర్



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లాలో అతి పెద్ద మండలం గుమ్మలక్ష్మీపురం. మారుమూల గిరిశిఖర గ్రామాలు ఉన్న మండలంలో ఉన్నతమైన సేవలు అందించి మండలాన్ని జిల్లాలో ముందంజలో ఉండేలా పని చేస్తూ అందరి మన్ననలు పొంది మన్యం జిల్లాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలులో భాగంగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ చేతులు మీదుగా గుమ్మలక్ష్మీపురం మండల విద్యాశాఖాధికారి బి.చంద్రశేఖర్ కు జిల్లాలో ఉత్తమ మండల విద్యాశాఖాధికారిగా అవార్డు అందుకున్నారు. ఆ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం మండల ఎ.టి.ఎ ( ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ) మండల శాఖ తరుపున హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు, ప్రశంసా పత్రాలను సొంతం చేసుకోవాలని మండల ఎ.టి.ఎ టీచర్స్ కోరుకుంటున్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**పెద గంట్యాడ, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** పెద గంట్యాడ మండలం ముసలినాయుడు పాలెం లోని శ్రీ కృష్ణ దేవాలయం లో శ్రీ కృష్ణాష్ట మి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి భక్తులు తెల్ల వారు జాము నుంచే ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో వంశీ కృష్ణ సేవా సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు ఉ రీ కూటి శ్రీను , కి ల్లా నీ రాజు , బి.జె.పి వార్డు అధ్యక్షులు కి. ల్లా నీ ముసలయ్య , స్టీల్ ఐ. ఎన్. టి యూ సి నాయకులు వై.వి.రమణ , ఆలయ కమిటీ సభ్యులు రమేష్ ,నరేష్ , డి. చిన్నారావు , అప్పల రాజు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

**నేడు ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం**

**చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ (సతీష్)**



**చింతపల్లి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 69 వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం జరగనున్నదని, ఆ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందామని చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఏ పీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చింతపల్లి ప్రెస్ క్లబ్ పరిధి అన్ని మండల కేంద్రాల్లో ఈనెల 17న (ఆదివారం) ఏ పీ యూ డబ్ల్యూ జే 69 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు జయప్రదంగా నిర్వహించేందు కు మిత్రులు ముందుకు రావాలన్నారు. ప్రెస్ క్లబ్ పరిధి చింతపల్లి, జికే వీధి, కొయ్యూ రు మండల కేంద్రాలతో పాటు, జీకే వీధి మండలంలోని సీలేరు కేంద్రంలోనూ అక్కడి పాత్రికేయ మిత్రులు కూడా యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఏపీయూడబ్ల్యూజే సంఘ పాత్రికేయులంతా విధిగా మొక్కలు నాటడం, పేదలకు అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు ఏది వీలైతే అవి చేపట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. జర్నలిస్ట్ మిత్రు లందరూ సమైక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నాయకులు కార్యకర్తల పెండింగ్ బిల్లులన్నీ త్వరలోనే విడుదల

ఎమ్మెల్యే కోళ్ల



లక్కవరపుకోట, ఆగస్టు 16, మేజర్‌న్యూస్: గతంలో అనగా2014-2019 టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రము లో ఎన్న ఆర్ని ఈ జీ ఎస్ పథకం క్రింద చేపట్టిన పలు పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల కి సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు శనివారం లక్కవరపుకోటలో ఎమ్మెల్యే నా క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలతో సమావేశం నిర్వహించిన సమావేశం లో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు చేసిన %చీ=+ు% వర్క్స్,మిని గోకులాల బిల్లులు, ఎస్టబ్ల్యూపీసీ బిల్లులు, స్మశాన వాటిక బిల్లులు, కాంపౌండ్ వాల్స్ కావొచ్చు.ఇలా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచెయ్యాలనే లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి కక్ష కట్టి బిల్లులు ఆపేసారు అని . కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మండలాలు, గ్రామాల వారీగా పెండింగ్ బిల్లులు లిస్ట్ ప్రభుత్వ అధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపడం జరిగిందని..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులందరుఆయా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో 2014-19 మధ్య పెండింగ్ బిల్లుల లబ్దిదారుల వివరాలు సరి చేసుకోవాలని చెప్పడంతో ఈ సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు... నియోజవర్గంలో గల ఐదు మండలాలకు సంబంధించి మినీ గోకులం బిల్లులు ఎల్.కోట మండలంలో 68 లక్షల రూపాయలు, వేపాడ మండలంలో 27 లక్షల రూపాయలు, జామి మండలంలో 14 లక్షల రూపాయలు, కొత్తవలస మండలంలో 27 లక్షల రూపాయలు, ఎస్ కోట మండలంలో 15 లక్షల రూపాయలు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు త్వరలోనే నిధులు విడుదల చేస్తారని తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్టర్ బిల్లులు రూపంలో ఎల్.కోట మండలంలో 35 లక్షలు, వేపాడలో 23 లక్షలు, జామిలో 35 లక్షలు, కొత్తవలసలో 91లక్షలు, ఎస్.కోటలో 28 లక్షల రూపాయల నిధులు త్వరలో మంజూరు చేస్తారని తెలిపారు... సుమారు నాలుగు కోట్లకు పైగా నిధులను చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ త్వరలోనే విడుదల చేస్తున్నందుకు వారికి వారికి ఎస్ కోట నియోజకవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దాసరి సంక్షేమ బోర్డు చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, డీఈ స్వామి నాయుడు, ఐదు మండలాల ఎపిఓలు మరియు ఇతర అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నెల్లిమర్ల, ఆగస్టు 16, మేజర్‌న్యూస్: నెల్లిమర్ల పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నెల్లిమర్ల పద్మశాలి వీధి నుంచి ప్రధాన రహదారిలో స్వామి వారి విగ్రహాన్ని మేళతాళాలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం మండపంలో స్వామి వారిని ప్రతిష్ఠింపజేశారు. పలురకాల పుష్పాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి విశిష్టతను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక విజయనగరం పట్టణ కమిటీ అధ్యక్షుడు బత్తుల గోవింద, సభ్యులు తులసీరావు, ధనుంజయ్, శ్రీదేవి, శ్రీనివాస్, నారాయణమ్మ, కిరణ్, ధనలక్ష్మి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి సర్దార్ గౌతు లచ్చన్న జయంతి



లక్కవరపుకోట, ఆగస్టు 16, మేజర్‌న్యూస్: మండలం లోని జమ్మదేవి పేట గ్రామ కేంద్రం గా నడపబడుతున్న కొత్త వలస మహాత్మ జ్యోతి బా పూలే భి సి బాలికల పాఠశాల లో స్వతంత్ర సమర యోధుడు కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు మాజీ మంత్రి అయినా సర్దార్ గౌతు లచ్చన్న 115 వ జయంతి వేడుక ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్ర ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో గౌతులచ్చన్న గొప్పదనాన్ని విద్యార్థినిలకు ఉపాధ్యాయులు వివరించారు గౌత లచ్చన్న ఉత్తరాంధ్రకు చెందిన వ్యక్తి అని ఈయన ఆగష్టు 16 /1909 లో శ్రీకాకుళం లో జన్మించి 24 ఏప్రిల్ 2006 లో మృతి చెందారు అని చంద్ర పోరాటంలో ముఖ్య భూమికి పోషించి ప్రజల చేత సర్దార్ అనే బిరుదు పొందిన మహా వ్యక్తిని దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ గా పిలవబడిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అని స్వతంత్రము రాకముందు అప్పటి కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు అయన సాహసం కి కార్యదక్షతకి ధైర్యం కి నిలువెత్తు నిదర్శనం అని అందుకే ఆయన్ని సర్దార్ అని బిరుదు తో ప్రజలు పిలిచే వరన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయినిలు విద్యార్థి నీ లు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సమాజం తన మద్దతును అందించాలి

ప్రొఫెసర్ నరసింహ మూర్తి



విజయనగరం టౌన్, ఆగస్టు 16, మేజర్‌న్యూస్: ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సమాజం మద్దతు ఇచ్చినప్పుడే విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి చేరుకుంటారని సీనియర్ ప్రొఫెసర్ పేరూరి వెంకట నరసింహ మూర్తి అన్నారు. శుక్రవారం విజయనగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి బి.స్వాతితో కలిసి ఆయన ఆర్య వైశ్య సంఘం మరియు శ్రీ వాసవి ఆర్య వైశ్య సంక్షేమ సంఘం తరపున ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కోర్సులో విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు నరసింహ మూర్తి మరియు స్వాతి ఇద్దరూ టైలరింగ్ కోర్సు సర్టిఫికెట్లను పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, Ssc, Inter, IIT, JEE మెయిన్స్, Ca, NEET, EAPCET మరియు ఇతర పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించినందుకు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు రవ్వా శ్రీనివాస్ టీమ్ సభ్యులను ప్రశంసించారు. బ్యాంకింగ్ సర్వీస్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి కష్టపడి పనిచేసే యువతకు బ్యాంకింగ్ రంగం గొప్ప అవకాశాలను అందిస్తోందని స్వాతి అన్నారు. ఈ సందర్భంగా రవ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ, 1934 నుండి అసోసియేషన్ ఎటువంటి విరామం లేకుండా సేవా కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. విజయనగరం మరియు ఇతర ప్రాంతాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడంలో దాతలందరూ తమ మద్దతును అందించాలని ఆయన చెప్పారు. ఆర్య వైశ్య సంఘం కోశాధికారి ఆరిశెట్టి వేణుగోపాల్, ప్రాజెక్ట్ చైర్మన్ బి.ఎం.ఎం.కృష్ణారావు, సంక్షేమ సంఘం అధ్యక్షుడు వొబ్బిలిశెట్టి వెంకట సత్యనారాయణ, కార్యదర్శి పి.రామారావు, కోశాధికారి వి.ఉపేంద్రరావు, ప్రాజెక్ట్ చైర్మన్ కొల్లా వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను రాక.. వేటసాగక

- ముక్కాంలో ముందు కొచ్చిన సముద్రం
- ఆందోళనలో మత్స్యకారులు



భోగాపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్: గత నాలుగు రోజులుగా వాతావరణం లో వచ్చిన మార్పులతో తీర ప్రాంత మండలమైన భోగాపురంలో సముద్రం ఉవ్వెత్తున లేస్తుంది. ముక్కాం, చేపలకంచెరు ప్రాంతాల్లో సుమారు 50 అడుగుల మేర సముద్రం ముందుకు రావడంతో మత్స్యకారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వేట సాగక పూట గడవని పరిస్థితుల్లో ఉన్నామని ఈ తుఫాను ప్రభావంతో సముద్రం ఉన్న ఈ పరిస్థితుల్లో వేట సాగడం కష్టమని వారంతా అంటున్నారు. అల్పపీడన ద్రోని కారణంగా ఒడ్డున ఉన్న పడవల సైతం మత్స్కార్లు వెనక్కి మరింత తీసుకెళ్ళారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ తుఫాను అలెర్ట్ ప్రకటించడంతో అధికారులు తీర ప్రాంత గ్రామాల్లో రెడ్ అలెర్ట్ సైతం ప్రకటించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



బొబ్బిలి, ఆగస్ట్ 16, మేజర్‌న్యూస్: పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలచేత శ్రీకృష్ణ గోపిక రాధ పలు రకాల వేషధారణ చేసి కృష్ణుడి మీద నృత్య గీతాలు జరిపించారు. అలాగే శ్రీకృష్ణుని జన్మ చరిత్రను పిల్లలకు వివరించి భక్తి భావం పెరిగేలా తగు రీతిలో పిల్లలకు ఆటపాటలతో అలరించారు. అదేవిధంగా శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పరిపూర్ణమైన పూజ ఆచరించి పిల్లలకు కమ్మనైన మధుర గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు లక్ష్మి, ఉమా కుమారి,రాణి, స్వర్ణ, నాగమణి, రాములమ్మ, లక్ష్మీ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్న జెడ్పీ పర్సన్ చిన్న శ్రీను కుటుంబ సభ్యులు



విజయనగరం టౌన్, ఆగస్టు 16, మేజర్‌న్యూస్: విజయనగరం, ధర్మపురి తన స్వగృహం అయిన సిరి సహస్ర నిలయంలో శనివారం ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఆయన సతీమణి మజ్జి పుష్పాంజలి, తన అల్లుడు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ )తో కలిసి కృష్ణ అష్టమి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు చేసారు.

## గుమ్మలక్ష్మీపురంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న యువత, చిన్నారులు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుమ్మలక్ష్మీపురం యూత్ ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఇరువైపులా పొడవాటి కర్రలను ఏర్పాటుచేసి మట్టికుండలో ప్రసాదాన్ని, పెరుగు పాలు తదితర తినుబండారాలను వేలాడదీసి పెట్టిన అనంతరం ఉట్టిలో పెట్టి యువకులుచే ఉట్టి కొట్టే కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఉట్టిని కిందకి మీదకు వేలా డతీస్తూ కొట్టేవారికి అంద నీయ కుండా కొంతసేపు ఈకార్యక్రమాన్ని ఆనందంగా నిర్వహించారు. కొంత సమయం ఈకార్యక్రమంను నిర్వ హించిన అనంతరం ఉట్టిలోని కుండ ను కొట్టేవారికి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో యువకులు, చిన్నారులు కృష్ణుడు వేషధారణలతో పాల్గొన్నారు.

## పేదల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

### మండల టిడిపి కన్వీనర్ అక్కేన మధు



**గరుగుబిల్లి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** జీవితాంతం బలహీన వర్గా ల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేద ప్రజల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదనరావు అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు అక్కేన మధుసూదనరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిధిలోని తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ వద్ద ఉన్న సర్దార్ గౌతులచ్చన్న విగ్రహంకు పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించా రు. అనంతరం జరిగిన సమావేశంలో మధుసూదనరావు మాట్లాడుతూ దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన నారాయణస్వామి, ఎడ్ల శ్రీనివాసరావు, తంగుడు ఆనంద రావు, పొగిరి వెంకటరమణ తదిత రులు పాల్గొన్నారు.

# 75వ వార్డులో స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



**పెదగంట్యాడ, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 75 వ వార్డు పరిధిలో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు కార్యక్రమం 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి ఆధ్వర్యంలో విశిష్ట అతిథి గాజువాక డిపో అసిస్టెంట్ మేనేజర్ సాయి తులసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని పెదగంట్యాడ జంక్షన్ నుంచి దయాళ్ నగర్ , దయాళ్ నగర్ నుండి పెదగంట్యాడ జంక్షన్ వరకు మహిళలతో ప్రయాణం చేసి జీరో టిక్కెట్ మహిళలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, వార్డు అభివృద్ధిలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే సుమారు 8 కోట్ల అభివృద్ధి పనులు చేయించామని, సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మొన్న దీపం పథకం, నిన్న తల్లికి వందనం, నేడు స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభించడం శుభ సూచకమని అన్నారు. కూటమి ప్రభుత్వం మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ సోము నాయుడు, నంబరు సింహాద్రి, మొల్లి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్ళి, అంజురి దీపక్, బీజేపీ లక్ష్మి, బస అప్పలరెడ్డి, మొల్లి సోము నాయుడు, సన్ని యాదవ్, గంట్యాడ పోల్యయ్య, మోల్లి రమణ, టేకేటి పెంటయ్య, పులి రాము దొమ్మేటి నాగరాజు, నమాల శ్రీకాంత్, సీడీ రాజు, దొమ్మేటి సోము నాయుడు, మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి వేడుకలుకు ఫుట్ బాల్ టోర్నమెంట్‌కు బాహుమాతుల ప్రధానం



**భీమిలి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతిసందర్భముగా, భీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్ నందు మధ్యాహ్నం 4 గ. నుండి 6గం వరకు, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్, ఆధ్వర్యంలో "స్నిగ్ధశ్రీదేవి ఫుట్ బాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ " ఉత్తరాంధ్ర (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ) జిల్లాల జట్ల మధ్యజరిగిన ఫైనల్ మ్యాచ్ లో యస్ ర్ కె ఫ్సీ వైజాగ్ , జట్టు విన్నెర్స్ గా, యస్ పి యమ్ యఫ్సి , చిట్టీవలస జట్టు రన్నర్స్ గా గెలిపొందినారు. ఈ కార్యక్ర మానికి, ముఖ్య అతిధిగా ఏ పి స్టేట్ ఫుట్బాల్ అసోసియేషన్ మరియు వైజాగ్ డిస్ట్రిక్ట్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన కోటగిరి శ్రీధర్ యమ్ పి చేతులమీదుగా, విన్నర్స్ కు 50,000/- రూ. నగదు, టోర్నమెంట్ ట్రోఫీ, ఇతర బహుమతులు, మరియు రన్నర్స్ కు 25,000/-రూ. నగదు, ట్రోఫీ, ఇతర బహుమతులు, ఇంకా టోర్నమెంట్ బెస్ట్ ప్లేయర్ కు 5000/- రూ నగదు ఇతర బహుమతి ఇవ్వడం జరిగింది. మరియు భీమిలి లో ఉన్న పాత ఫుట్బాల్ ప్లేయర్స్ కు గౌరవంగా శాలువా తో సత్కరిందం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్, కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల భానోజీరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, అత్తిలి చినబాబు, గంటా నూకరాజు, మైలపల్లి షణ్ముఖరావు, మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు భూలోకమాత పండగ

**ఆనందపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** ఆనందపురం హైస్కూల్, బీసీ యాదవుల కాలనీ సమీపంలో గల భూలోకమాత అమ్మవారి పండుగను ఆదివారం నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సన్నాహాలు ముమ్మరం చేసింది. గత 40 సంవత్సరాలుగా ఆనందపురం గ్రామానికి చెందిన చందక బంగారు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండగ ఆనందపురం కోన వారసుల దేవుడు ఇంటి నుండి అమ్మవారిని పసుపు కుంకుమలతో తీసుకువచ్చి గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పూజలు చేపడుతుంటారు. వీటిలో భాగంగా ఆదివారం ఉదయం అమ్మవారికి పసుపు, కుంకుమలు, సాయంత్రం 6.30 గంటలకు గ్రామంలోని దేవుడి ఇంటి నుండి ఆలయం వరకు శోభాయాత్ర (ఊరేగింపు) ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు

### ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్)



**గాజువాక, ఆగష్టు 16, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో కణితి చెట్టిబలిజ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) పాల్గొని ముందుగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం స్వాతంత్ర్య పోరాటంలో ఆయన సేవలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు, వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, పోతల కృష్ణ, గెద్దాడ రాంబాబు, అంగటి నూకరాజు, జి. ఈశ్వరరావు, బి. అప్పలరాజు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ



**గాజువాక, ఆగష్టు 16, మేజర్‌న్యూస్:** గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో శనివారం అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి వనమాటి వెంకటరమణ, పద్మావతి దంపతులు, వనమాటి సత్యనారాయణ వర్మ, బంగారు నాయుడు, కళ్యాణి, దేవి టీచర్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ స్వామి అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ సేవకులు పెంటకోట రాజు, సత్యవతి, పద్మ, సావిత్రమ్మ, హిమజ, చెన్నమ్మలు, చిట్టెమ్మ, కనకదుర్గ, పైడితల్లి, మంగమ్మ, రమావతి, భవాని, ప్రభావతి, రేవతి, ఉషారాణి, కర్రి భవాని, సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ వసుంధర



**బొబ్బిలి, ఆగష్టు 16, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం, కమ్మవలస సచివాలయం మరియు ముత్తావలస, కమ్మవలస గ్రామాల మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమ్మవలస గ్రామ సర్పంచ్ పిల్లా వసుంధర ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళు లర్పించి, అనంతరం సచివాలయం మరియు పాఠశాలలో జాతీయ పతాకాన్ని సర్పంచ్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముందుగా పెద్దలకు, అతిథులకు, విద్యార్థిని విద్యార్థులకు 79వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు. నేడు అగ్రరాజ్యాలతో పోటీపడుతూ మన దేశం ఒక ఆర్థిక శక్తిగా ఎదిగిందని, మన దేశం స్వాతంత్రం పొందడానికి పూజ్య బాపూజీ నేతృత్వంలో ఎంతో మంది త్యాగధనులు తమ జీవితాలను సైతం త్యాగం చేశారని తెలియచేశారు.., మన విద్యార్థిని, విద్యార్థులు అందరూ బాగ చదువుకొని, మన గ్రామానికి, మన దేశానికి సేవ చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్స్, శాఖ ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, పెద్దలు, గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

## స్వేచ్ఛకు, దేశభక్తికి చిహ్నం మువ్వన్నెల జండా



**బొబ్బిలి, ఆగష్టు 16, మేజర్‌న్యూస్:** అమరవీరులకు స్మరించుకుంటూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలను గౌరవిద్దాం స్వేచ్ఛకు ,దేశభక్తికి చిహ్నం మన మువ్వన్నెల జండా అని లోకబందు విద్యా సంస్థలు అధినేత తూముల భాస్కర రావు అన్నారు. శుక్రవారం బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోరోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు, క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రోటరీ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరైన తూముల భాస్కర రావు , ప్రత్యేక అధితిగా హాజరైన బొబ్బిలి యెస్ టి ఓ పద్మనాభం,జిల్లా అధ్యక్షులు జె సి రాజు పతాకావిష్కరణ చేశారు. పద్మనాభంమాట్లాడుతూస్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన స్వాతంత్ర్య సమార యోధులను స్మరించు కుంటు స్వేచ్ఛా ,స్వాతంత్ర్యాలను గౌరవించుకోవాలని అన్నారు. జె సి రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం మన జన్మ హక్కు దానిని కాపాడుకోవడం మన విధి అని అన్నారు.ఎవరు చేయాల్సిన పనిని వారు నిజాయితీగా, నీతిగా నాణ్యమైనదిగా చేస్తే దేశానికి సేవచేసినట్లేనని తద్వారా దేశం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తున్నదని అన్నారు.లిదేశ ప్రజలంతా రాజ్యాంగానికి లోబడి దాన్ని పరిరక్షించుకునే స్పృహ కలిగి ఉన్నప్పుడే నిజమైన స్వేచ్ఛ ,స్వాతంత్ర్య ఫలాలు అనుభవించగలమని అన్నారు. ఋషి జూనియర్ కళాశాల విద్యార్థులు పాడిన దేశభక్తి గేయాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు మువ్వన్నెల జండాలను ప్రదర్శించి స్వాతంత్ర్య స్ఫూర్తి ని నింపారు. అనంతరం రోటరీ సభ్యులు భాస్కర రావు ను, పద్మనాభాన్ని సత్కరించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు లాయర్ జయ ప్రకాష్, లాయర్ దీపవల్లి, డాక్టర్ సజ్జ అప్పల రాజు శంకర రావు, చందు, మౌళి, ఋషి కళాశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# నెంబర్ వన్ గా విశాఖ

## సమస్యలు పరిష్కారానికి గంటాకు లోకేష్ హామీ



**భీమిలి, ఆగష్టు 16, మేజర్‌న్యూస్:** వేగంగా అభివృద్ధి చెందడానికి విశేష అవకాశాలున్న భీమిలి నియోజకవర్గానికి భవిష్యత్ లో మరిన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రానున్నాయని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. దేశంలోనే అత్యుత్తమ సిటీగా రూపాంతరం చెందే వనరులు పుష్కలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఐటీ సహా విద్యా, టూరిజం రంగాల్లో వివిధ ప్రతిపాదనలపై చర్చించడానికి లోకేష్ ను ఉండవల్లిలో శనివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కలిశారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్, సత్వ, సిఫీ వంటి అగ్రశ్రేణి ఐటీ కంపెనీలను తన నియోజకవర్గం పరిధిలోని ఐటీ సెజ్ కు తీసుకువచ్చినందుకు లోకేష్ కు గంటా అభినందనలు తెలియజేశారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడలో డిగ్రీ కాలేజీ.. పద్మనాభం మండలంలో జూనియర్ కాలేజీ మంజూరు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. విశాఖలో సినిమా పరిశ్రమను ప్రోత్సహించడం కోసం 2015 లో శంకుస్థాపన చేసిన ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కు తిమ్మాపురంలో 5 ఎకరాల స్థలం ఇచ్చినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల స్థలం అందజేయలేదని లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని సరి చేస్తూ జీఓ విడుదలకు కృషి చేస్తానన్నారు. టీడీపీ అధికారంలో ఉండగా ఎండాడ వద్ద కాపు భవన్ కోసం ఇచ్చిన ఎకరం స్థలాన్ని వైసీపీ ప్రభుత్వం అర ఎకరానికి కుదించిన అంశాన్ని చెప్పారు. పద్మనాభం, ఆనందపురం, భీమిలి రూరల్ మండలాల్లో 7 గ్రామాల్లో 3 వేల ఎకరాల ఇనాం భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులు పడుతున్న కష్టాలను తెలియజేశారు. నగరంలోని ఎంవీపీ కాలనీ, సాగర్ నగర్ మాదిరిగా భోగాపురం- భీమిలి మధ్యలో అత్యాధునిక మౌలిక సౌకర్యాలతో ఒక శాటిలైట్ టౌన్ షిప్ ప్రతిపాదించాల్సిన అవసరాన్ని లోకేష్ కు నివేదించారు. 2014 -19 లో ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేసిన చిల్ల పేట చెరువు సుందరీకరణకు.. తగరపువలస ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యేట్టు చూడాలని కోరారు. మధురవాడ జోన్ పరిధిలోకి వచ్చే 4 వార్డుల్లో ఉన్న లక్షన్నర జనాభా అవసరాల కోసం 100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేయాలన్నారు . ఆనందపురం మండలంలో 100 ఎకరాల్లో మహిళలకు ప్రత్యేక ఎస్.ఈ.జెడ్. ప్రతిపాదన కార్యరూపం దాల్చేలా చూడాలని.. అధునాతన సౌకర్యాలతో మార్కెట్ నిర్మించి, ఆనందపురం పూల మార్కెట్ ను తరలించాలని చెప్పారు. పద్మనాభం మండలంలో 13 కిలో మీటర్ల అయినాడ- రేవిడి మెయిన్ రోడ్డును తక్షణమే చేపట్టాలన్నారు. గంటా ప్రస్తావించిన సమస్యల పరిష్కారం పట్ల లోకేష్ సానుకూలంగా స్పందించారు. యువగళం అనుభవాలతో వాయిస్ ఆఫ్ పీపుల్ పేరుతో రాసిన పుస్తకాన్ని లోకేష్ అందజేశారు.

## కొత్తవలస మండలంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కొత్తవలస, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని అప్పన్నపాలెం. దేవాడ చింతలపాలెం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో శనివారం కృష్ణాష్టమి సందర్భంగా ఆలయాల్లో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు అప్పన్నపాలెం గ్రామంలో తిక్కాన చినదేవుడు ఆధ్వర్యంలో క్విజ్ పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి తగిన బహుమతులను కూడా అందజేశారు. గరిడీలు తప్పిడి గుళ్ళు. భారీ మందు గుండు సామాగ్రితో తొమడపెద్దును ఊరేగించారు అనంతరం పలు సాంకృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారుకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధనలొ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు శ్రీ కృష్ణ ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించరు.

## 8.90 కోట్లు పనులుకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు .!

### చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు .!



**మెరకముడిదాం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళావెంకటరావు అన్నారు. శనివారం నాడు స్థానిక టిడిపి నేతలుతో కలిసి 8 కోట్లు 90 లక్షలు విలువ గల ఐదు బీటి రోడ్లు పనులుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చటం జరుగుతుందని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలును అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వేల కోట్లతో 14 నెలల్లో అభివృద్ధి పనులు చేయటం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో తారు రోడ్లు వేయించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు , ఎంపీడీఓ గొర్లె .భాస్కర్ రావు, మండల రెవెన్యూ అధికారి ఎ. సులోచన రాణి, పంచాయతీ రాజ్ ఏఈ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిపాలెంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం




**ఆనందపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దిపాలెం యం.పి.పి స్కూల్ ప్రాంగణంలో ఓ ఎస్ జి ఫౌండేషన్, శంకర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 50 మంది తనిఖీలు చేయించుకోగా, అందులో 20 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వారికి సోమవారం ఉదయం ఏడు గంటలకు పెద్దిపాలెం నుండి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయించబడతాయని ఓ ఎస్ జి ఫౌండేషన్ నిర్వాహకులు శివ దళాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమి, క్యాంప్ కోఆర్డినేటర్ రాజు, శంకర్ ఫౌండేషన్ వైద్య బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే ప్రముఖ విద్యావేత్త బావిశెట్టి రాజు, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు సాయి జ్ఞానేశ్వర్ ప్రాంగణాన్ని సమకూర్చారు. వారి సహకారానికి మా ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## ఓబీసీలకు ఆరాధ్యుడు గౌతు లచ్చన్న

### పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర




**పార్వతీపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** స్వర్గీయ గౌతు లచ్చన్న ఓబీసీల హక్కులు కోసం ఎన్నో పోరాటాలు చేసారని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. గౌతు లచ్చన్న 116 వ జయంతి సందర్భంగా పార్వతీపురం కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ చంద్ర మాట్లాడుతూ ఓబీసీలకు రిజర్వేషన్లు సాధించడం కోసం కేంద్ర నాయకులతో కలిసి పోరాటం చేసి విజయం సాధించారని తెలిపారు. నేడు ఓబీసీలు అనుభవిస్తున్న హక్కులు గౌతు లచ్చయ్య పోరాటం ద్వారానే వచ్చాయన్నారు. బీసీలు అంటే వెనుకబడిన తరగతులు కాదని, దేశంలోనే ఉన్నత వర్గాలుగా ఉండాలని లచ్చన్న ఆకాంక్షించేవారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. అలాగే స్వాతంత్ర్యం కోసం సుభాష్ భగత్ సింగ్ నాయకత్వంలో పోరాటం చేసి జైలుకు వెళ్లారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి తమ్మిరెడ్డి అమ్మడమ్మ మృతి

### సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మాజీ ఎంపీపీ శ్రీమతి తమ్మిరెడ్డి అమ్మడమ్మ (76) శుక్రవారం అనారోగ్యం తో చింతాడ గ్రామం లో ఆమె స్వగృహంలో కన్ను మూశారు. వైసీపీ మండల అధ్యక్షులు , మాజీ ఎంపీపీ తమ్మిరెడ్డి దామోదర్ ఈమెకు పెద్ద కుమారుడు. అమ్మడమ్మ కు నలుగురు కుమారులు, ఒక్క కుమార్తె ఉన్నారు. అమ్మడమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు అమ్మడమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.

### స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

## మెడికల్ క్యాంపు ఏర్పాటు



**పద్మనాభం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** అల్లూరి జన్మస్థలం పాంధ్రంగి గ్రామం లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్షత్రియయువజన సంఘం మరియు కేర్ హాస్పిటల్ మరియు విజన్ శ్రీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా ఉచిత కంటి మరియు కిడ్నీ సమస్యలు పై ఆరోగ్యవైద్య శిబిరం అల్లూరి జన్మ గృహం లో ఏర్పాటు చేయడం అయినది ఈ శిబిరంను ముఖ్య అతిథులు మాజీ మంత్రివర్యులు రాజసాగి అప్పలనరసింహ రాజు ప్రారంభం చేయగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ యుద్ధరాజు మధు మరియు కేర్ హాస్పిటల్ కిడ్నీ వైద్యనిపుణులు డాక్టర్ పెనుమత్స కృష్ణ రాజు కేర్ హాస్పిటల్ సిబ్బంది ఆధ్వర్యంలో వృద్ధులు మరియు యువత అధికసంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించు కున్నారు ఈ కార్యక్రమంలో క్షత్రియ యువజన విభాగం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రవీణ్ వర్మ విశాఖపట్నం క్షత్రియ యువజన సంఘం అధ్యక్షులు గణపతిరాజు పృథ్వి రాజు కార్యదర్శి శ్రావణ్ వర్మ అభి సంతోష్, రాజా కిరణ్ శేతన్ ప్రశాంత్ రాజేష్ గ్రామ సర్పంచ్ పల్లి మహేష్ యాన్సీ ఎంపీటీసీ పిన్నింటి నారాయణమ్మ పి ఏ సి యస్ అధ్యక్షులు బర్నాల సత్య శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు ఎ అప్పారావు సాగి ప్రశాంత్ రాజు ఒక్కడే వీరుడు సినీ నిర్మాత సత్యనారాయణ రాజు(కురపల్లి బాబు) టీడీపీ సీనియర్ నాయకులు మహంతి అప్పలరమణ( శ్రీనివాసరావు )మాజీ ఎంపీటీసీ పిన్నింటి వెంకటరావు ఎ ఈశ్వరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణ అష్టమి వేడుకలు



**లక్కవరపుకోట, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా శ్రీకృష్ణదేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల కేంద్రంలో గల శ్రీ సత్య సాయిబాబా ప్రార్థనా మందిరంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీకృష్ణుని వేషంలో గోపికల వేషంలో పిల్లలు ముస్తాబయి సందడి చేశారు ఈ కార్యక్రమం శ్రీ సత్య సాయిబాబా భజన మండలి ఆధ్వర్యంలో జరిగింది రంగరాయపురం గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే ఊరేగింపు కోలాటం పుట్టుకొట్టే కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ భక్తులు ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని సందడి చేశారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పద్మనాభం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** ఆనాటి ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే మన దేశ స్వాతంత్రవ దినోత్సవ ఫలాలని పద్మనాభం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మనాభం ఎంపీపీ కంటుబోతు రాంబాబు పేర్కొన్నారుఅలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖపట్నం ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు పద్మనాభం మండల ప్రజలకు,జిల్లా ప్రజలకు స్వాతంత్ర శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని గౌరవ వందనం స్వీకరించారు.పద్మనాభం పోలీస్ కార్యాలయం వద్ద స్థానిక సిఐ సిహెచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో,పద్మనాభం మండల బిజెపి కార్యాలయం వద్ద పార్టీ మండలాధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించి త్రివర్ణ పతాక గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఇసుకలపాలెం ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ హంస జ్యోతి 79వ స్వాతంత్ర వేడుకల్లో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఇదిలా ఉండగా మండలంలోని పలు పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్ లు,పాఠశాలల వద్ద విద్యా కమిటీ చైర్మన్లు,ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాలు ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ముందుగా నిర్వహించిన పలు సాంస్కృతిక క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.అలాగే రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి తహసిల్దార్ బహుమతులు అందజేశారు.ఈ స్వాతంత్ర వేడుకలలో పద్మనాభం తహసిల్దార్ కాకర ఆనందరావు,ఎంపీడీవో ఎం విజయ్ కుమార్,పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి, రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్ శాఖ,విద్యాశాఖ సిబ్బంది, పెద్ద ఎత్తున స్థానిక గోస్తని విద్యాపీఠ్ విద్యార్థులు పాల్గొని 79వ స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## లారీ డ్రైవర్ మృతి.. ఓ సస్పెన్స్

### - భోగాపురం జాతీయ రహదారిపై విగత జీవిగా పడి ఉన్న లారీ డ్రైవర్

### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**భోగాపురం, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** బ్రతుకు తెరువుకు ఎంచుకున్న వృత్తి పాపమో శాపమో తెలీదు.. ఒంటరిగా విగత జీవులా పడి ఉన్న ఓ లారీ డ్రైవర్ మృతిచెందిన తీరుపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే విజయవాడ పట్టణానికి చెందిన వీరాస్వామి లారీ డ్రైవర్ గా పని చేస్తూ గురువారం భోగాపురం విచ్చేశాడు. తన వాహనాన్ని విశాఖ నుంచి శ్రీకాకుళం వైపు వెళుతూ సుందరపేట వద్ద యూటర్న్ తీసుకొని ఓ హోటల్ వద్ద ప్రక్కన ఆపాడు. ఎవరికోసమైనా ఎదురుచూస్తున్నారో, లారీలో ఉన్న సరుకుని వేరే వాహనంలోకి మార్చాలని ఉద్దేశ్యమో ఏమై ఉండవచ్చన్నది సందేహంగా మారింది. అంతలో కాసేపటికే లారీ కింద మిగతాజీవుల పడి మృతి చెందిన ఘటన ఎదురైంది. సమీపంలో ఉన్న కొందరు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. అయితే ఎలా మృతి చెందారనే విషయంపై పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. మరో లారీ డ్రైవర్ కుంభ జోవేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

# సేవలకు గుర్తింపు....

## పెదిరెడ్లను వరించిన ఉత్తమ ఏపిఎం అవార్డు

## అభినందనలు తెలిపిన ఎంపీపీ రామారావు తదితరులు



**గరుగుబిల్లి ,ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా పని చేస్తున్న పెదిరెడ్ల అప్పలనాయుడుకు ఉత్తమ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అవార్డు వరించింది. ఈమేర కు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్స వ వేడుకలలో భాగంగా రాష్ట్ర గిరిజన సంక్షేమము మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి చేతులు మీదుగా ఉత్తమ వెలుగు ఏపీఎం అవార్డును పెదిరెడ్ల అప్పలనాయు డు అందుకున్నారు. మండల వెలుగు ఏపిఎంగా పెదిరెడ్ల అప్పలనాయుడు బాధ్యత లు స్వీకరించిన దగ్గరనుంచి ఉన్న తాధికారులు అందజేసిన సూచనలు, సలహాలను పాటిస్తూ విధి నిర్వ హణలో చక్కని ప్రతిభ కనబరచడం తో ఈఅవార్డు వరిం చింది. అదే విధంగా మహిళా సంఘా ల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందే లా ఎప్పటికప్పుడు ఆయా గ్రామ పంచాయతీల పరిధి లోని ఇటు వెలుగు వివో ఏలు,అటు గ్రామైక్య సంఘాల అధ్యక్షులతో సమావేశాలు నిర్వహిస్తూ కార్యక్ర మాలు అమలుపై దిశ నిర్దేశం చేస్తుండేవారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఉన్నతాధికారులు అందజేసిన సూచనలు సలహాలను పాటిస్తూ విధి నిర్వహణలో చక్కని ప్రతిభ కనబరచడంతో ఈ అవార్డు వరించింది. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలు మంజూరు చేయించడంతో పాటు స్త్రీనిధి రుణాలు పంపిణీకి సంబం ధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యా లను అధిగమించేందుకు సిబ్బంది సహకారంతో తన వంతు కృషి చేశారు. వెలుగు ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు కార్యక్రమా లకు సంబంధించి ఇటు ప్రభుత్వం, అటు ఉన్నతాధికారులు నిర్దేశించిన సమయంలోగా లక్ష్యాలను అధిగ మించేందుకు తన వంతు కృషి చేశా రు. వెలుగు ఆధ్వర్యంలో అమలు చేస్తు న్న పథకాలకు సంబంధించి నిర్దే శించిన లక్ష్యాలను అధిగ మిం చిన అప్పలనాయుడుకు 2023 వ సంవ త్సరంలో ఉత్తమ ఏపిఎం అవార్డును అందుకున్నారు. అయితే ప్రస్తుతం ఉత్తమ ఏపీఎంగా అప్పల నాయుడుకు అవార్డు రావడం పట్ల మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, మండల పరిషత్ అభి వృద్ధి అధికారిని జి పైడితల్లి, వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు,బొం గు రామినాయుడు,వడిశాపు లక్ష్మణ రావు, తోయక చంద్రమోహన్, మరి యదాసు,కార్యాలయ సిబ్బంది కొప్ప ర రమేష్, ఉడమల శాంతికుమారి (శాంతి),వి వో ఏ లు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి బొబ్బిలి జ్యోతి పిల్లి విజయ కైంక ర్యం కిరణ్మయి, బంటు రాజేశ్వరి , మండల కళ్యాణి, యేగిరెడ్డి భవాని, చదురు వరలక్ష్మి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గంట యశోధ, భేత సరస్వతి, తదితరులు అభినంద నలు తెలియజేశారు.

## సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విరాళాలు



**సీతానగరం, ఆగస్ట్ 16, మేజర్‌న్యూస్:** సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాల లోఎల్ వి ఆర్ సేవా సంస్థ అధినేత, పెదబోగిల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ కంకణాలపల్లి అరవింద్ 2024-25 విద్య సంవత్సరానికిగాను 10వతరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు 2వేలు, 1వేయి, 5వందలు నగదుబహుమతులను అందజేసారు. అలాగే పాఠశాలలో మౌలిక సదుపాయాలులో భాగంగా స్కూల్ బెంచీలు ఏర్పాటుకోసం ఎల్ వి ఆర్ సేవ సంస్థద్వారా 10వేల రూపాయలు విరాళంను హెచ్ ఎం ఇళ్లా ప్రసన్నలక్ష్మికు అందజేశారు. వారితో పాటు సీతానగరం వాసవి క్లబ్ పదివేల రూపాయలు, వక్కలగడ్డ సంగమేశ్వరరావు కుమారుడు వక్కలగడ్డ సురేష్ ఐదు వేలరూపాయలను, గేదెల నాగరాజు మాస్టర్ తమ్ముడు గేదెల. వెంకటమురళికృష్ణ 10వేల రూపాయలు, ఇజ్జాడ. రాంబాబు ఐదు వేలరూపాయలను విరాళంగా అందజేశారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో

# ఉత్తమ ప్రశంసా పత్రాలను అందుకున్న మండల అధికారులు

**సీతానగరం, ఆగష్టు 16, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా మండలంలో వివిధ ప్రభుత్వ శాఖల లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగు లకు ప్రశంసా పత్రాలను రాష్ట్ర గిరిజనశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదుగా మండల తాహసిల్దార్ ప్రసన్న కుమార్. మండల అగ్రికల్చర్ అధికారి సవరపు అవినాష్. పంచాయతీ కార్యద ర్శులు శశిభూషణ్. పి మురళి. తహసిల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ గణేష్ అందుకున్నారు. మండలంలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులకు మండలంలోని వివిధపార్టీల నాయకులు, మండల ప్రజానీకం అభినందనలు తెలిపారు.





# పది పరీక్షల్లో

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం

## అందజేసిన ఎంపీటీసీ సత్తిబాబు, సర్పంచ్ శిరీషలు



**గరుగుబిల్లి, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతు లను అరకు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి మరి యు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీషలు అందజేశా రు. మండల పరిధిలోని నాగూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, అరకు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు తదితరులు బహుమ తులను అందజేశారు. నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు ప్రోత్సహించేందుకు ద్వారపు రెడ్డి సత్తిబాబు అయిదు వేల రూపాయలు,సౌజన్య హాస్పిటల్స్ అధినేత అయినటువంటి పట్టా నాని రెండు వేల రూపాయలు, నాగూరు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానో పాధ్యాయులు కొప్పర రాములు మాస్టారు, వెయ్యి రూపాయల ను అందజేశారు. అయితే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి 3500 రూపా యలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 2500 రూపాయలు, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 2000 రూపాయలు నగదు ను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష మాట్లాడుతూ విద్యార్థులు పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో చక్కని ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. అరకు పార్లమెం టు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపి టిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్య నారాయణ (సత్తిబాబు) మాట్లాడు తూ విద్యార్థులు చక్కగా చదువు కుని ఇటు పాఠశాలకు అటు గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని పేర్కొన్నారు. ఈకార్యక్ర మంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుత రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు అక్కేన వెంకటనాయుడు,తది తరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు అండగా శక్తి టీమ్



**పాలకొండ, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** మండలం అన్నవరం సమీపంలో ఉన్న అనాధాశ్రమం కి వెళ్లి తల్లి తండ్రి లేని పిల్లలకు మిఠాయిలను శక్తి టీం పంచి పెట్టారు. అభాగ్యులకు తల్లి తండ్రి లేని పిల్లలకు అనాథలు గా ఉంటున్న పిల్లలకు నేనున్నానని ముందుకొచ్చిన శక్తి టీం సభ్యులు. ఇలాంటి కార్యక్రమాల్లో ముందు ఉంటున్న శక్తి టీం ప్రకృతాంబకు మిగతా సిబ్బందికి పేరుపేరునా ప్రజలు జేజేలు కొడుతున్నారు.

# ఉత్తమ సేవలకు అవార్డులు



**పాలకొండ, ఆగస్టు 16, మేజర్‌న్యూస్:** పట్టణంలో సామాన్యులకు అందుబాటులో ఉంటు కార్పొరేట్ వైద్య సేవలందిస్తున్న శ్రీ విజయ హాస్పిటల్ ఎండీ దూబ పద్మావతి, ఉమ్మడి విజయనగరం జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ దూబ రాంబాబులు అందించిన సేవలకు గాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశాంసా పత్రం తో సత్కరించారు. శుక్రవారం పార్వతీపురంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌ల చేతుల మీదు గా దుబ పద్మావతి, దుబ రాంబాబులు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆవార్డు మాకు మరింత బాధ్యత పెంచిందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ అవార్డు అందుకోవడం తో పట్టణ వాసులు, వైద్యులు, ప్రముఖులు, పలువురు అభినందనలు తెలిపారు.

# రావివలసలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమం...

## అధిక సంఖ్యలో పాల్గొన్న యువకులు



**గరుగుబిల్లి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించా రు. కృష్ణాష్టమి సందర్భంగా మండల పరిధిలోని రావివలస గ్రామంలోని ప్రధాన వీధిలోని వై జంక్షన్ లో హెల్ రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమంను ఘనంగా నిర్వ హించారు. ఇరువైపులా పొడవు కర్రలను ఏర్పాటుచేసి మట్టికుండలో ప్రసాదంను పెట్టిన అనంతరం ఉట్టి లో పెట్టి వేలాడ దీస్తూ యువకులుచే ఉట్టి కొట్టే కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఉట్టిని కిందకి మీదకు వేలా డతీస్తూ కొట్టేవారికి అంద నీయ కుండా కొంతసేపు ఈకార్యక్రమాన్ని ఆనందంగా నిర్వహించారు. కొంత సమయం ఈకార్యక్రమంను నిర్వ హించిన అనంతరం ఉట్టిలోని కుండ ను కొట్టేవారికి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో హెల్ రైడర్స్ యూత్ సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.